# ✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony,
Hanumanthavaka Junction,
opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 2 | సంచిక : 12 | ఎడిటర్ : వై. కనకరాజు | 2008 ఫిబ్రవరి 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




*(ప్రభువైన యేసుని గూర్చి బైబిలు ఇంకా ఏమని చెప్తుందో చూద్దాం.*

**✶ ఆయన సశరీరుడుగా ప్రత్యక్షు డయ్యెను. ఆత్మవిషయము న నీతిపరుడని తీర్పునొందెను.... ఆరోహణుడై తేజోమయుడయ్యెను.**

పై వాక్యం కొంచెం ఆలోచిస్తే యేసుని గూర్చి చెప్తూ ఆయన సశరీరుడుగా అంటుంది. అనగా అంతకు ముందు శరీరం లేకుండా జీవించువాడు శరీరంతో ప్రత్యక్షుడైనాడని అర్థం చేసుకోవాలి. అంటే శరీరాన్ని ధరించక మునుపు యేసుక్రీస్తు జీవించి వున్నాడని లేఖనం సాక్ష్యమిస్తుంది. అందును బట్టి క్రీస్తు శరీరంతో పుట్టకముందే జీవించినట్లుగా నమ్ముతున్నాం. ఎలా జీవించి ఉంటారోయని ఆలోచిస్తే దేవుడు ఆత్మయైయున్నాడని బైబిలు మరొక లేఖనాన్ని చూపుతూ ఆయన చిరంజీవత్వాన్ని చూపుతుంది. ఆయనను గూర్చి ఇంకొక లేఖనం కూడా మనం చూడాలి.

**✶ పురాతన కాలం మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్ష మగుచుండెను.**

పురాతన కాలమంటోంది బైబిలు. ఎన్ని వేల, లక్షల లేక కోట్ల సంవత్సరాలో చెప్పలేము. ఆలాగుననే శాశ్వత కాలమంటోంది. ఇవెన్ని సంవత్సరాలో ఎవరికెరుక? దేవునికి తప్ప.

బైబిలునందున్న లేఖనాలను బట్టి మనమాలోచిస్తే ఆయనే చిరంజీవి. అంతకాలం యేసుక్రీస్తు ఎలా వున్నారు అన్న ప్రశ్నిస్తే ఆయన దేవుడని బైబిలు సాక్ష్యమిస్తుంది.

**✶ నీవు ఏకరీతిగా నుండువాడవు నీ సంవత్సరములకు అంతము లేదు**

కాబట్టి క్రైస్తవులు బైబిలును ఘనంగా ప్రకటిస్తూ దేవుని ఉన్నతత్వాన్ని లోకానికి చాటుతారు. శరీరధారిగా పరిశుద్ధ రక్తం చిందించి, సర్వలోకుల పాపాలను తన రక్తప్రోక్షణతో కడిగి పాప ప్రాయశ్చిత్తార్థం మరణించి, మరణాన్ని జయించి సమాధిని గెలిచి మృత్యుంజయునిగా లేచి జీవిస్తున్నవారే ప్రభువైన యేసుక్రీస్తు. అందును బట్టి ఆయనను చింజీవి అంటే క్రైస్తవులకు ఆనందమే గాని

2లో...

**క్రైస్తవనాడు పేపరు ఏజెన్సీకొరకు సంప్రదించండి. ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఏజెన్సీ ఇవ్వబడుతుంది**

**మీ పరిసర ప్రాంత వార్తలు తెలియజేయ అవకాశమిస్తున్నాం సద్వినియోగం చేసుకోండి**

**మీరే రిపోర్టర్లు!**

## నేపాల్‌లో దొరికిన కిడ్నీ రాకెట్ సూత్రధారి అమిత్‌కుమార్



*క్రైస్తవనాడు ప్రతినిధి ఖాట్మాండు:*

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కుంభకోణంలో ప్రధాన పాత్రధారి డాక్టర్ అమిత్‌కుమార్‌ను నేపాల్‌లో పోలిసులు అరెస్టు చేశారు. భారత్-నేపాల్ సరిహద్దులోని చిత్ పన్ అటవీ ప్రాంతంలో ఉన్న ఓ అతిథి గృహంలో అమిత్‌తో పాటు నేపాల్‌కు చెందిన ఆయన సహాయకుడు మనీష్ సింగ్‌ను గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు గత దశాబ్ద కాలంలో 500లకు పైగా మూత్ర పిండాల శస్త్ర చికిత్సలను చట్టవిరుద్ధంగా చేపట్టారన్న అభియోగాలు అమిత్‌పై నమోదైఉన్నాయి, హర్యానాతో పాటు పలు రాష్ట్రాల పోలిసులు ఆయన కోసం వేటాడుతున్నారు. జనవరి 24న కిడ్నీ రాకెట్ ఉదంతం వెలుగుచూడడంతో అమిత్ పరారయ్యాడు. ఇతడిపై ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీపు కూడా జారీఅయ్యింది. అమిత్ అరెస్ట వాస్తవమేనని కేంద్ర హోంశాఖ వర్గాలు ధ్రువీకరించాయి.

భారత్-నేపాల్ సరిహద్దు పట్టణమైన రక్జల్‌కు 60కిలోమీటర్ల దూరంలోని ఓ అటవీ అతిథి గృహంలోని రూమ్ నెంబరు 06లో అమిత్‌కుమార్ బసచేశాడు. తన సహాయకుడు మనీష్‌సింగ్ పేరుతోనే గదిని అద్దెకు తీసుకున్నాడు. కిడ్నీ రాకెట్‌కు సంబంధించి గురువారం నేపాల్ స్థానిక పత్రిక హిమాలయన్ టైమ్స్ ప్రధాన సంచికలో అమిత్ ఫొటోతో సహా ఓ ఆర్టికల్ ప్రచురితమైంది. నిందితుడు నేపాల్‌లోనే ఉన్నాడని పేర్కొంది. తనను గుర్తించకుండా తలపై టోపీ, చలువ కళ్లద్దాలు ధరించిన అమిత్ హోటల్ రిసెప్షనిస్టును ఆ పత్రిక కావాలని అడిగాడు. ఎవ్వరూ చూడకుండా తన ఆర్టికల్‌ను చింపివేసి, తిరిగి వారికి అప్పగించాడు. దీంతో అనుమాన మొచ్చిన హోటల్ వర్గాలు పోలీసులకు సహాచారాన్ని అందించారు. నేపాల్‌కు చెందిన ఇంటర్ పోల్ అధికారులు, స్థానిక పోలీసులు అమిత్‌ను అరెస్టు చేశారు. అమిత్ వద్ద సుమారు 60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

**క్రైస్తవనాడుకు ఆంధ్రాఅంతటినుండి చందాలు పంపుతూ ప్రోత్సహిస్తున్న పాఠకులకు కృతజ్ఞతలు**

## మార్చి 14న శంషాబాద్ 'రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం' ప్రారంభం!

### ▶సోనియా గాంధీ రాక ▶16నుంచి కార్యకలాపాలు



క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ : శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వచ్చేనెల 14న యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం వెల్లడించింది. ముఖ్యమంత్రి వై.ఎస్ ఆహ్వానం మేరకు సోనియా రాష్ట్రానికి వస్తున్నారని వెల్లడించింది. అయితే విమానాశ్రయ కార్యకలాపాలు మాత్రం వచ్చేనెల 16నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది.

## ఆంధ్రప్రదేశ్ : నెం 1

**ఒకవైపు**

- ఇసి ఐయల్ కంప్యూటర్లు తయారు చేసిన తొలి రాష్ట్రం.
- సంచారన్యాయస్థానాలు మొదటి నెలకొల్పింది.
- వరుసగా టెస్టుమ్యాచుల్లో 3 సెంచరీలు నమోదు చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పి నెం1 గా ఇప్పటికీ ఉన్న అజహరుద్దీన్ ఆంధ్రప్రదేశ్ వాడే.
- మొట్టమొదటిగా ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం గుణదల (విజయవాడ)లో స్థాపించిందీ ఆంధ్రరాష్ట్రమే.
- దేశంలోనే మొట్టమొదటి బాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

**మరోవైపు**

- మహిళలపై హింసలో ఆంధ్రాది మొదటిస్థానమని తెలుస్తోంది.
- మహిళలను అసభ్యంగా చూపడంలోను మొదటి స్థానమే
- భర్త అత్తమామల వేధింపు కేసుల్లో 14.5 శాతం ఆంధ్రాలోనే నమోదు.
- యువతులను వ్యభిచార గృహాలకు అమ్మడం, కొనుగోలు చేయుటలో రెండోస్థానం ఆంధ్రాది.
- నగరాల్లోనైతే మహిళలపై హింసకు సంబంధించి ఢిల్లీది మొదటి స్థానం. హైదరాబాద్‌ది రెండో స్థానం.

*క్రైస్తవనాడు ప్రత్యేక ప్రతినిధి.*


## పురస్కార గ్రహీతలకు ఘన సత్కారం

*క్రైస్తవనాడు ప్రతినిధి విశాఖపట్నం:*

*ఇటీవల ప్రముఖుల అవార్డులు పొందిన ఇద్దరు వైద్యులను ప్రభుత్వ వైద్యుల సంఘం ఘనంగా సన్మానించింది. ఇటీవల కెజిహెచ్ సర్జికల్ గేలరీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన డాక్టర్ ఎస్.వి.ఆది నారాయణ, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డు పొందిన మెడికల్ ప్రాక్టీషనర్ డాక్టర్ కూటికుప్పల సూర్యారావులను సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సన్మాన కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ వైద్యరంగంలో సేవలందిస్తున్న ఇద్దరు వైద్యులను ప్రభుత్వం గుర్తించడం ఆనందించవలసిన విషయమన్నారు. ఆంధ్రవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎస్.రావు మాట్లాడుతూ అవార్డులు సాధించిన ఇద్దరు వైద్యులు సమాజ సేవలో నిమగ్నమైన వారు కావడం ప్రత్యేకతగా తెలపారు. ఒకరు పోలియో*

5లో..








# ✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం




*(మొదటి పేజీ తరువాయి...)*

సందేహముండదు.

✶ **మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన 'ఆత్మను బట్టి' ప్రభావము చేత దేవుని కుమారుడుగాను నిరూపింపబడినవాడాయెను.**

ప్రభువైన యేసుని గూర్చి సంపూర్తిగా బైబిలునందున్నట్లు, నిరూపణకు లేఖనాలు ఆధారమై వున్నట్లు బైబిలును చదివి గ్రహిస్తున్న కొలది అవగతమవుతుంది. ఇవ్విధంగా మరెవ్వరిని గూర్చి మరే గ్రంథము చరిత్రను ఆధారంగా చేసుకొని నిరూపించగలిగే విధంగా ఉన్నట్లు కానరాదు.

అత్యద్భుతమైన దేవుని జ్ఞానం సంపూర్ణంగా వున్న బైబిలును కలిగిన క్రైస్తవ కుటుంబాలు బైబిలును ఎంతవరకు ఎరుగుటకు ప్రయత్నిస్తున్నాయో, అవగాహన చేసుకుంటున్నాయో ఎవరికి వారే ఆలోచించుకోవాలి. ఎరుగుతున్న కొలది దైవాశీర్వాదాలు పొందుకుంటామని తెలుసుకోవాలి. తామెరిగింది మరనేకులకు తెలియజెప్పాలి. అప్పుడే మన క్రైస్తవ జీవితాలకొక అర్థం, పరమార్థం ఉంటుంది. రాబోవు క్రైస్తవనాడులలో మన ప్రభువైన యేసుక్రీస్తును అనేక నామాలతో వర్ణించు భాగ్యాన్నిస్తున్న దేవునికి స్తోత్రములు. మా కొరకు ప్రార్థించుడి.

# WHO IS JESUS ?



**Bro.Devadas**

***When Jesus came into the coasts of Caesarea Philippi, he asked his disciples, saying, who do men say thet I the Son of man am? And they said, some say that thou art John the Baptist: some, Elias; and others, Jeremiah, or one of the prophets. He said unto them, But who say ye that I am? And Simon Peter answered and said; Thou are the Christ, the Son of the living god. And Jesus answered and said unto him, Blessed art thou, Simon Barjona: for flesh and blood hath not revealed it unto thee, but my Father, which is in heaven. And I say also unto thee, that thou art Peter, and upon this rock I will build my church; and the gates fo hell shall not prevail aganist it. And I will give unto thee the keys of the kingdom of heaven: and whatsoever thou shalt bind on earth shall be bound in heaven: and whatsoever thou shalt loose on earth shall be loosed in heaven. Then charged he his disciples that they should tell no man that he was Jesus the Christ. -***

***Matthew 16:13-16:20***

*Jesus was beginning to build His Church and be wanted His disciples know exactly who He was. And we His disciples should Know exactly who He is also. lot of response came or the Question Jesus asked. But Peter was right at the teaget, and was convinced that Jesus was the Messiah, the son fo God, sent by the father fo die for the sins of mankind.*

*People; thorugh out the centuries have varied opinions of who Jesus is. It is not the opinion of man that is important, but the fact of who Jesus until we believe that He is who He says He is; we will continue on the way to Hell. The Holy Spirit inspired Peter's response. this was a personal convicting from God that laid the foundation for Peter's salvation. it is also the same foundation on which Jesus built His Church. There is no doubt that the Church is built on Jesus,he is unquestionably the builder and the foundation that holds it up. It is holy Spirit that convinces a person to believe that Jesus is his or hers Lord and Savior. The Church is dependent on jesus not man's opinion. The true church is universal. It is made up of all, who genuinely confess jesus to be "the Messiah and the son of the living God." Jesus not only loved and died for us individually, He also loved and died for the universal church, This church has been called out by God, sanctified and set apart by Him to form a gathering or assembly for the purposes of worship and to pool its resources in order to carry out the Great Commission of Jesus Himself. This is the first mention of theChurch in the New Testment. Do you know that God Himself is present whenever His Chutch meets?*

*Peter's confession to Jesus resulted in the assignment of great responsibility to all believers of the Church ( the House of the Lord). We have been assigned as stewards of His House. The sreward of the house is given the keys or the responsibility of the house. the keys are the Good News, the Gospel of Jesus Christ Himself. It is the business of the steward to preclaim and teach the Gospel. When we proclaim and reach the Gospel, god unlocks sthedoors of Heaven.When we proclaim and teach anything else, God locks the doors to Heaven. Peter was the frist to preach the Gospel and open the doors for Israel at Pentecost and to the Gentiles in the house of Cornelius. Peter himself claimed no power or authority outside of proclaiming and teaching the Gospel. He was gifted by God and ordained as an Apostle and an Elder.*

*It is the will of God that every person is led to this great confession of Peter, and are redeemed by the blood of Christ that is shed on the cross of calvary for the sins of the mankind. My Brothers and sisters, I hope that you have an answer to this question, who jesus is ; which is the Quest of mankind through out the generations. may god richly bless you and lead you into all truth!.*

**సూక్తులు**

❁ నాగరికత వైపునకు పయనింపజేసేదే విద్య.

❁ నాకు ఏదైనా తెలిస్తే అది నా అజ్ఞానం అన్నది సోక్రటీస్

**చందాలు పంపి క్రైస్తవనాడును ప్రోత్సహిస్తున్న వారందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు. దేవునికే మహిమ కలుగు గాక!**

సవరణ : క్రైస్తవనాడు సంపూటి 2, సంచిక 11-జనవరి 16-31 సంచికలో ముందర పేజీలో 2008కి బదులు 2007 పడింది




## క్రైస్తవనాడు
**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

**ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలయందు గల ప్రియులైన పాఠకులకు, ప్రకటనదారులకు...**

మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. వీలును బట్టి మీ ప్రాంతాలకు వచ్చినప్పుడు మిమ్ములను కలుస్తాం. మీరెప్పుడైనా విశాఖ వస్తే ముందుగా ఫోన్‌చేసి కలవగలరు. మీ రాక మాకు ఎంతో ఆనందాన్నిస్తుందని మరువకండి. దూరప్రాంతాలందున్నవారు మీ చందా/ప్రకటన సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపాలని మనవి. పంపుతారు కదూ!

ఇప్పటికే పై విధంగా అనేకులు సహకరించుట ద్వారా సువార్త చేయువారిలో వారూ వున్నారని, మరెందరికో సాక్ష్యమిస్తూ, ఇంకొందరిని కూడా క్రైస్తవనాడు ఫ్యామిలీగా మారుస్తున్న వారి అభిమానానికి మా జోహార్లు. క్రైస్తవనాడును సువార్తా పత్రికగా భావించి ఘనపరుస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలు. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం. అది మా బాధ్యతగా భావిస్తున్నాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్థసంవత్సర చందా : రూ. 100-*

పంపవలసిన చిరునామా

Address : Editor, **Christavanaadu,** 17-108, Sanjay Gandhi Colony, Opp. L.V. P.Eye Hospital, Hanumanthuwaka Jn., Visakha- 530040 .
Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513

ఎడిటర్, క్రైస్తవనాడు 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040

* **ఉచితంగా** శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 9,000/- | 5,000/- |

ఫోన్స్ : 9346960601,9849134647 9393121588, 9866113513

**గమనిక:**

**మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

**గమనిక**

✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :12 ఫిబ్రవరి 1-15, 2008

## ఊపందుకుంటున్న రాజకీయాలు ... వ్యవధి "రోజుల్లోనే"

ఒకవైపు తెలంగాణాకై ముమ్మరంగా ప్రయత్నాలు. మరోవైపు అదృశ్యశక్తులు అడ్డుకొంటున్నాయని గగ్గోలు. చిరు వైఖరి స్పష్టం కావట్లేదని ఎందరో ఎదురుచూపులు. రాజశేఖర్ జీవితలపై అభిమానుల(?) దాడులతో సినీ, రాజకీయుల జోక్యం. ముదిరి పాకానపడుతున్న ఆంధ్రారాజకీయాలు. ఢిల్లీ అధిష్టానానికి తలనొప్పా? ఎటూపాలుపోని స్థితా? అన్పిస్తుంది. వివాదాల్లోకి చిరుకుటుంబాన్ని సహితం లాగుతున్న రాజకీయులు. తమను అనవుసరంగా రాజకీయాల్లోకి లాగొద్దన్న శ్రీజ దంపతులు. చిరుత రామ్‌చరణ్ పెళ్ళయిందని పుకార్ల షికార్లు, సంజాయిషీలు చూడాలి మరి ! రానున్న "రోజుల్లో" ఆంధ్రారాజకీయాలు ఎటునుండి ఎటుతిరుగుతాయో. "వలసలు" ఎవ్విధంగా ఉంటాయో. ఎవరివారెవరో? ఎవరికెవరో? ఇవన్నీ సగటు ఓటర్లు గమనిస్తూనే ఉంటారు. ఓటర్లలో అవగాహనకు కొరతేమీ తేదని రాజకీయులు ఎంతవేగిరంగా గుర్తిస్తే అంత మంచిదని విజ్ఞులైన వారు అభిప్రాయం వోలిబుచ్చుతున్నారు. ఇవన్నీ తేలిపోవులకు గడువు "రోజులల్లోనే". అందుకు ఎటువంటి సందేహమును లేదు. ఏదెలా జరిగినా మన బ్రతుకులు బాగుపడితే చాలని సగటు జీవులకోరిక. రాజకీయులెవరైనా వారి పార్టీల కనుగుణంగానే "రాష్ట్రాభివృద్ధికి" పాటుపడాలనే శ్రమిస్తారనుట నిజం.ప్రతిపక్షంవారు పురోగమనాన్ని ప్రోత్సహించి, తిరోగమనాన్ని అడ్డుకొంటే బాగుంటుందని సామాజికవేత్తల అభిప్రాయం. ఇవన్ని బేరీజు వేసుకొంటూ ఆలోచించవలసిన "రోజుల్లోనే" మనమున్నామని గుర్తెరుగుట అవశ్యం! కాదంటారా? ఆలోచించాలి.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

రాజై.కె.

## అయ్యో నా మనస్సా...!

లక్షాధికారివైన నీవు బిక్షాధికారివైన
కోటీశ్వరుడవైన మరి కులం తక్కువ వాడివైన
కాల్చబడి కూర్చబడేది ఈ మట్టిలోనే
మతి చెడి మరచిపోయి తిరుగుతున్న ఓ మానవా!
మణులు మాణిక్యాలు మార్చలేవు మనిషి యొక్క మనస్సును
వెండి బంగారాలు వెలుపలికి తేలేవు. మనిషిని, మనిషిగా
ఎదలో మెదిలో మధురస్వరాలు మాదిరికావా మనకు
ధన, ధాన్యం, కులమతం కాదు మనిషికి కావలసినది
మనుష్యుడు రొట్టెవలన మాత్రమే కాదు గాని
దేవుని (యేసుక్రీస్తు) నోటి నుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును
మనుష్యులను మార్చే మంచి మార్గము కావాలి నీ మనస్సునకు
లోకంలో నటించి జీవించుట కంటే
యేసుక్రీస్తును మదార్థముగా ప్రేమించి మరణించుట మేలు.

సహో.వి.జాన్సన్ ఆర్నాల్డ్.

## మీ చందాలు పంపి సహకరించండి

**సూక్తులు**

- గోతులు తవ్వేవాడు కిందకిపోతాడు. గోడ కట్టేవాడు పైకి వెళ్తాడు ఎవరి కర్మలకి తగ్గ ఫలితం వాళ్లకి లభిస్తూ ఉంటుంది.
- మంచి వక్తృత్వ కళ అంటే చాలా మంచి విషయాలని చెప్పడం. వాటిని సరైన చోట చెప్పడం ఒక్కటి మాత్రేమే కాదు అప్పుడు నాలుక అదుపు తప్పి పోనీయకుండా చెడ్డ విషయాలని పరిహరించడం కూడా - డోరతి నెవిల్లి

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

### భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

బైబిల్ × సైన్స్ 23

### ✶ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి

ఈవిశ్వంలో ఉన్న ప్రతి వస్తువుకు పనిఉందని దేవుని వాక్యం సెలవిస్తుంది. నక్షత్రాలకు, గ్రహాలకు, భూమికి, భూమిమీద ఉన్న ప్రతి జీవమునకు, చెట్లకు, మొక్కలకు మనిషికి తనతన పని నిమిత్తం దేవుడు సృష్టించారు.

**✶ యెహోవా ప్రతీ వస్తువును దాని దాని పని నిమిత్తము కలుగజేసెను**

కాలాలను తెలుపుటకు సూర్య, చంద్ర, నక్షత్రాలను కలుగజేసారు.

**✶ దేవుడు - పగటిని రాత్రిని వేరుపరచు నట్లు ఆకాశ విశాలమందు జ్యోతులు కలుగును గాకనియు అవి సూచనలను కాలములను దిన సంవత్సములను సూచించుటకై యుండు గాకనియు....**

అంతే కాకుండ ఈ విశ్వానికి భూమిని కేంద్రంగా దేవుడు ఉంచారు.

**✶ ఆకాశ మండలపు కట్టడలను నీవెరు గుదువా? దానికి భూమిమీద గల ప్రభుత్వము ను నీవు స్థాపించగలవా?**

భూమికి కూడా పనిఉందని దేవుడు తన గ్రంథమందు వ్రాయించారు.

**✶ దేవుడు - వాటివాటి జాతి ప్రకారము జీవముగల వాటిని, అనగా వాటివాటి జాతి ప్రకారము పశువులను, పురుగులను, అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను**

భూమి మీద ఉన్న జంతువులను, పశువులను, జీవంగల ప్రతీదాన్ని భూమి పుట్టిస్తుంది. చెట్లను, మనం తింటున్న ఆహారాన్ని కూడా భూమి పుట్టింస్తుంది.

**✶ దేవుడు - గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమతమ జాతి ప్రకారం తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫల వృక్షములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను.**

భూమిమీద ఉండే ప్రతీది మనకు ఉపయోగపడేదే. వాటిని ఉపయోగించుకుంటూ ఎన్నో మేలులు పొందుతున్నాం. మనం ఇన్ని మేలులు పొందటానికి కారణం భూమిని చేసిన దేవుడే. ఎందుకంటే అన్నిటికన్నా ముఖ్యమైనది గాలి. అదిలేకపోతే మనం ఒక్కక్షణం కూడా జీవించలేము. గాలి కేవలం మనమున్న భూమిమీదే ఉంది. మరే ఇతర గ్రహాలలోను లేదు. అందుకే శాస్త్రవేత్తలు వేరే గ్రహాలకు వెళ్ళునపుడు ఆక్సిజన్ తీసుకువెళ్తున్నారు. ఒకవేళ ఇతర గ్రహాలలో ఆక్సిజన్ ఉంటే ఈపాటికి మరో భూమిని చేసేస్తారు. ఆ అధికారం దేవుడు పిల్లలమైన మనకు ఇచ్చారు. గాని దేవుడు భూమిని మాత్రమే నరులకు ఇచ్చాయున్నాడు.

**✶ భూమిని ఆయన నరులకిచ్చి యున్నాడు.**


భూమిమీద ఉన్న ప్రతి వస్తువు మనకు ఉపయోగపడే విధంగా మలచుకోవడం మనకు తెలిసిన విషయమే. దేవుడు చేసిన భూమికూడా తనపనిని తాను సక్రమంగా చేస్తుంది. భూమ్మీద వున్న జంతువులు, పశువులు, చెట్లు అని వాటివాటి పనిని చేస్తున్నాయి. ఇవన్నీ దేవుడు భూమ్మీద ఉన్న తన పిల్లలైన మనకు సేవచేయు నిమిత్తం సృష్టించారు. మరి దేవుని పిల్లలంగా పిలువ బడుతున్న మనుష్యులు మాత్రం ఏపని చేయకుండా తన స్వలాభం కొరకు బ్రతుకుతూ నశిస్తున్నారు! అసలు మన పనేంటో ఎందుకు పుట్టామో, ఎవరికోసం పుట్టామో తెలియ కుండా జీవిస్తున్నామని పిస్తుంది లేఖనాలను ధ్యానిస్తుంటే. .దేవుని పనిలో ఉండాల్సిన మనం, దేవునికోసం పుట్టిన మనం, దేవున్ని మరిచిపోవుట న్యాయమా? ఆలోచించండి! దేవుడే లేడని ప్రకటిస్తూ ఆయనను మరచిపోతూ కొందరు బ్రతుకు తున్నారే గాని భూమి, గ్రహాలు, నక్షత్రాలు ఎలా తిరుగు తున్నాయి? వాటి నడిపిస్తున్నవారు ఎవరు? అని ఆలోచించరు! ఆలోచించని వారికి దేవుడు శిక్షను భూమిమీదే పెట్టారు. ఆ భూమి ద్వారా మనకు ప్రతిదండన ఉంచారు. ఇదియు భూమికున్న పనులలో ఒక పనే. ఆ పనిని కూడా సక్రమంగానే చేస్తుంది. అక్రమంగా వున్నవారి పట్ల అది సక్రమంగా తన పని తాను చేసుకుని పోతుంది.

(ఇంకావుంది)

వివరణ: వై.ఎల్.రవిరాజు

## పాపాత్మురాలైన యొక స్త్రీ

### పాపక్షమాపణ - సమాధానము పొంది తిరిగి తన ఇంటికి వెళ్లింది అది ఏలాగు సాధ్యమయింది?



గండి సామ్యూల్ జాన్

*(లూకా 7:36-50)*

మన ప్రభువైన క్రీస్తుయేసు నామములో 'క్రైస్తవనాడు' పాఠకులకు వందనములు. ఈ వర్తమానము చదివి క్రీస్తు యేసు వారు ఇచ్చే పాపక్షమాపణ మరియు దైవ సమాధానము అనే వరాలు పొందాలని నా అభిలాష.

సీమోను అనే పరిసయ్యుడు ప్రభువైన యేసుక్రీస్తు వారిని భోజనము చేయవలెనని ఆయనను కోరుకొనెను. యేసుప్రభు ఆ పరిసయ్యుని ఇంటికి వెళ్లి భోజన పంక్తిని కూర్చుండగా...

ఆ ఊరిలో వున్న పాపాత్మురాలైన యొక స్త్రీ, యేసు పరిసయ్యుని ఇంట భోజనమునకు కూర్చున్నారని తెలిసికొని, యొక శిలాభరణిలో అత్తరు తీసుకొని వచ్చి వెనుక తట్టు ఆయన పాదముల యొద్ద నిలువబడి యేడ్చుచు కన్నీళ్ళతో ఆయన పాదములు తడిపి తన తలవెండ్రుకలతో తుడిచి ఆయన పాదములను ముద్దు పెట్టుకొని ఆ అత్తరు పాదములకు పూసెను. ప్రభువును పిలిచిన పరిసయ్యుడు అది చూచి ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టిన ఈ స్త్రీ ఎవతెయో, ఎటువంటిదో యెరిగియుండును. ఇది పాపాత్మురాలు అని తనలో తాను అనుకొనెను. అయితే ఆ స్త్రీ ప్రభువు దయపొంది, పాపక్షమాపణ, సమాధానములు పొంది ధన్యురాలాయెను.

పైన పేర్కొన్న వాక్యభాగముల ద్వారా కొన్ని ఆత్మీయ పాఠములను గ్రహించుదము. సీమోనను పరిసయ్యుడు తన ఇంటికి యేసు ప్రభువును భోజనమునకు పిలిచెను. నీవు ఎప్పుడైనా మనసారా ప్రభువును నీ హృదయములోనికి, నీతో భోజనము చేయుటకు పిలుచుకొన్నావా? దేవుని వాక్యము ఈలాగు సెలవిచ్చుచున్నది ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి, తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి, అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము ప్రక : 3-20. ఇది గొప్ప వాగ్దానము. నీవు దీనిని నమ్ముచున్నావా? ప్రభువును నీ హృదయములోనికి ఆహ్వానించితివా? ఇంతవరకు నీవు ఈలాగు చేయకపోతే ఈ దినమే ప్రభువును నీ జీవితములోనికి ఆహ్వానించు!

ఆ ఊరిలోని యొక పాపాత్మురాలు (తన పేరు వ్రాయబడలేదు) యేసుప్రభువు ఆ పరిసయ్యుని ఇంట వున్నాడని తెలుసుకొని, ఆయనను వెదుకుచు వచ్చి ప్రభువు పాదాలను ఆశ్రయించి తన పాపస్థితిని గూర్చి పశ్చాత్తాపపడి, తన కన్నీటితో ప్రభువు పాదములను తడిపి, తన తల వెండ్రుకలతో తుడిచి ఆయన పాదములను ముద్దుపెట్టుకొని ఆ అత్తరు వాటికి పూసెను.

ఈ పాపి అయిన స్త్రీ వలె నీవు కూడా పాపివని యెరిగి (రోమా 6:23) ప్రభువు సన్నిధిలో కన్నీటితో నీ పాపములను ఒప్పుకొంటివా? వాటిని విడిచిపెట్టుటకు తీర్మానము చేసుకొన్నావా? ఈ స్త్రీ వలె ప్రభువును ఘనపరచుటకు, ప్రేమించుటకు ఇష్టపడుచున్నావా? ఇంతవరకు ఇట్టి అనుభవములు నీవు సంపాదించుకొనకపోతే నేడే ప్రభువు సన్నిధిలో వాటి కొరకు కన్నీటితో ప్రార్థించు.

ఈ పాపాత్మురాలైన స్త్రీ ప్రభువు దగ్గరకు వచ్చుట ద్వారా ప్రభువు దయపొందినది. ప్రభువును పిలిచిన పరిసయ్యుడు ఏ ఆశీర్వాదము పొందలేదు.

ప్రభువును యింటికి పిలిచిన పరిసయ్యునితో ఆస్త్రీని గూర్చి ప్రభువు ఈలాగు సెలవిచ్చారు. ఆస్త్రీ వైపు తిరిగి సీమోనుతో యిట్లనెను. ఈ స్త్రీని చూచుచున్నావె నేను నీ యింటిలోనికి రాగా నీవు నా పాదములకు నీళ్లు యివ్వలేదుగాని ఆమె తన కన్నీలతో నా పాదములు తడిపి తన తలవెండ్రుకలతో తుడిచెను. నీవు నన్ను ముద్దుపెట్టుకొనలేదు గాని నేను లోపలికి వచ్చినప్పటినుండి యీమె నా పాదములు ముద్దుపెట్టుకొనుట మానలేదు. నీవు నూనెతో నా తలఅంటలేదు గాని ఈమె నా పాదములకు అత్తరుపూసెను. ఆమె విస్తారము గా ప్రేమించెను గనుక ఆమె యొక్క విస్తార పాపములు క్షమింపబడెను అని చెప్పెను.

(ఇంకావుంది)

# జనబలం-ధనబలం లోకాశలు మేలు చేయవు

**లోకాశలు నెరవేర్చుకోవాలంటే 'ధనం' అత్యవసరం! అత్యాశలు నెరవేర్చుకోవాలంటే అనంతావసరం!! ఎంతవరకూ అవసరం? అనేది ఆలోచిస్తూ జనబలమా? లేక ధనబలమా? ఏది ఉన్నతమైనదనే విషయం లేఖనాలతో సరిపోలుస్తూ వివరించుటయే ఈ శీర్షిక ముఖ్యోద్దేశం!**

**దేవుని ప్రేమిస్తూ తమ కుటుంబాలతో సహా దేవుని కార్యాలు నెరవేర్చు వారి మాటల్లో...**

ధనం! ధనం!! ధనం!!! సంపాదనే ధ్యేయం. దేవుని పిల్లలమని గొప్పలు చెప్పుకుంటూ దేవుని ఉద్దేశాలు ఏమైఉన్నవో ఎరుగక, నెరవేర్చక నిర్వీర్యంగా తమ బ్రతుకులను వెళ్ళబుచ్చుతున్న క్రైస్తవ కుటుంబాలెన్నో నేడులోకాన సుస్పష్టంగా కనబడుతున్నాయని తెలుస్తోందంటున్నారు. ఎందుకలా జరుగుతుందని ప్రశ్నిస్తే వారిచ్చే జవాబు వీరి చేతుల్లో బైబిలుంటుంది కాని అందులో ఏముందో వీరికి అవుసరం ఉండదనే జవాబు చెప్తారు. ప్రియులారా! ఒకసారి ఆలోచించండి ఆ కోవలోకి మీ కుటుంబాలొస్తాయేమోనని. అలా ఉంటే ఇకనైనా కుటుంబాలను దేవునిలో పెంచుటకు బైబిలునందున్న దేవుని మనస్సెరుగుటకు లేఖనాలను ధ్యానించాలి. ఎందుకంటే ధనం రాజ్యాంగబద్ధంగా సంపాదించుట న్యాయమే. అక్రమాలతో సంపాదించి దానితో మనమేమి కూర్చుకున్ననూ వాటియందు మనమానందించలేమని ఎరుగుట ప్రాముఖ్యం. అశాంతి తప్ప మనశ్శాంతి ఉండదు. మనశ్శాంతి ఇవ్వని అక్రమార్జన లెందుకు. ధనం ఉంటే ఏమైనా చెయ్యగలం అన్న ఆలోచనే అక్రమమార్గాన మనకు అవసరంలేనంత ధనసంపాదనకై మనల్ని వెంపర్లాడునట్లు చేస్తుందనేది జగమెరిగిన సత్యం. ప్రియులారా! ధనం ఎంత సంపాందించినా అనుభవించుటకు అంతజనం ఉండనావసరం లేదంటారా. జనం లేకుండా ధనాన్ని ఏఒక్కరూ సంపాదించలేరు. ఒకవేళ సంపాదించినా వీరింట్లోనైనా అనుభవించుటకు జనం అవసరం. మనింట్లో తండ్రి, తల్లి, పిల్లలు లేనప్పుడు మనం సంపాదించిన ధనం ఎవరికోసం? ఈమాత్రం ఆలోచనా జ్ఞానం లేకుండా తనకెవరూ లేకపోయినను ధనాన్ని సంపాదించాలనే అత్యాశాపరుల్ని కూడా మనం చేస్తుంటాం. వీరినిచూస్తే జాలేస్తుంది. వీరు సంపాదించింది ఎవరికోసం? అనిపించక మానదు. సంపాదనలో పడి శరీరారోగ్యాన్ని కూడా పాడుచేసుకొను వారెందరో. కొందరైతే అనారోగ్యంతో చావుకులోనైనూ తన యొద్దనున్న ధనాన్ని దాచుకొని, దాతల సహాయంతో బ్రతికి బట్టకట్టినవారే. వీరు ధనం కలిగి ఉన్న సంగతి దాతలకు చెప్పరు. వీరు ఆరోగ్యవంతులైన తరువాత దేవునిసేవ ప్రక్కన పడిపోతుంది. ఆరోగ్యానికి సంపాదించుటలో దాతలను బోల్తా కొట్టించి ధనం సంపాదించుకొన్న అనుభవంతో ధనాన్ని కూర్చుకోడాని సంపాదనా వేటలో మునిగితేలుతున్న వారు సేవకుల్లోనూ కనబడ్తారని విశ్వసనీయ సమాచారం. వీరెంతసేపూ దేవునిని ప్రార్థించుట ధనంకొరకే. ఎప్పుడైనా అనారోగ్యమొస్తే అప్పుడు ఆరోగ్యంకొరకు, పిల్లలకు చదువుల్లో ర్యాంకు కొరకు నివసించుటకు ఇండ్లకొరకు, ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతే ఉండదు. వీరి బ్రతుకు కాలమంతా ఇలా దేవునిని అడుగుతూ 'పోతే' వీరి తర్వాత వారు కూడా అదే ఒరవడి పాటిస్తూ అడుగుతూ "పోతారు". మన బ్రతుకు కాలమంతా దేవునిని మనకొరకు అడుగుతూ 'పోతే' దేవుని 'పనిని' చేయువారు మనకుటుంబాలలో ఎవరుంటారు? ఆలోచించాలి. దేవుడు యజమానియైతే యజమానిని మన బ్రతుకు కాలమంతా అడుగుతూ'పోతే' యజమానికేమి లాభం? యజమానికి నష్టం ఖాయం! దేవునికే నష్టం కలిగించు రీతిన క్రైస్తవ కుటుంబాలుండుట ఎంతవరకూ సమంజసం. ఏ యజమానియైనా దాసులను తన పని చేయుటకే కుదుర్చుకుంటాడని ఎరుగుట అల్పవిషయం. పనిచేయని దాసుడు జీతానికి ఏవిధంగా పాత్రుడు? జీతానికి పాత్రుడు అయినవానికే జీతాన్ని పొందు అర్హత యజమాని దగ్గరుంటుంది. దేవుడు మనల్ని ఎందుకు ఏర్పాటుచేసుకున్నారు. మన కుటుంబాల్ని పెంచుతూ ఆస్తులు కూర్చుకొనుటకా? లేక తనపని చేయుట కొరకా? లేఖనమేమంటుంది.....

**✶ తన (దేవుని) కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై , 'మనలను' ముందుగా 'తనకోసరము' నిర్ణయించుకొని....**

పై లేఖనం దేవునికి మనయెడల ఎటువంటి ఉద్దేశ్యముందో, మనమెవరికోసమో స్పష్టీకరిస్తుంది. యజమాని పిల్లలు బ్రతుకు కాలమంతా తండ్రియైన వానిని తమ అక్కరతలు అడుగుతూ 'పోతారా' లేక తండ్రి చిత్తమెరిగి తండ్రియైన యజమాని పనిని నెరవేర్చి తండ్రిని ఆనందింపజేస్తారా? దేవుడు మనకు తండ్రి మరియు సేవకులైన తన ఆత్మలకు అనగా సర్వ సృష్టికి యజమాని. మనం దేవుని పిల్లలమైతే దేవుని కార్యాలు చెయ్యాలి. ధనాపేక్ష దైవ వ్యతిరేకం. నేడు ప్రపంచంలో ధనవంతులైన వారెందరో తమకున్న ధనాన్ని అనేక సంస్థలకు దానం చేస్తున్నారు. సంపాదనలో ఆనందముందని అనుకొంటూ చట్టబద్ధంగా సంపాదించినవారే ఇట్టి దానాలు చేయువారిలో ఉన్నారు. వేలకోట్లు దానాలు చేసి ఆనందం పొందుతున్నామనుకునే వారును కలరు. ఇది దైవత్వంలో ఒక పార్శ్వం మాత్రమే. వారందరు అలా దానాలు చేస్తుండుట చూసికూడా ధన సంపాదనలో ఆనందముంటుందని సేవలో ధనం సంపాదనకు అధిక ప్రాముఖ్యత నిచ్చుట ఎంతమాత్రం హర్షనీయం కాదు. "దేవుని ఆశీర్వాదం' అంటే 'జనం' ఈ విషయం బైబిలు స్పష్టంగా చెబుతోంది. మనింట్లో జనమే లేనప్పుడు మనం సంపాదించు ధనం ఎవరికోసం. దేవుడు మన కుటుంబాన్ని దీవించాలి. కుటుంబాల్ని దీవించడం అంటే మన కుటుంబస్థులు పిల్లా పాపలతో ఆరోగ్యంగా ఉంటూ చదువులల్లోను బ్రతుకులల్లోను దేవుని ఉన్నతత్వం తమ తరం వారికి ప్రత్యక్ష పరుచుటే. మనమలా జీవించాలంటే ధనం అవుసరమైనంత సరిపోతుంది. కుటుంబాల్ని దీవించిన దేవునికి కుటుంబావుసరతలకు తగినంత ధనం ఇచ్చుట తెలియదా. ఆయనకు మరుగైనది ఏదీ లేదు. "బైబిలునందు దేవుడు ఎవర్ని దీవించిననూ గొప్ప 'జనంగా' మాత్రమే దీవించాడు". ఆ జనానికి తగినంత ధనాన్ని (ఐశ్వర్యాన్ని) అనుగ్రహించాడు. వారిని గొప్పగా ఆ తరము వారికి చూపుటకు బహుగా ఆశీర్వదించాడు. ఎందుకంటే వారు ఎంతధనం కలిగిఉన్ననూ దేవునిని మరువలేదు. దేవుని పనిని అనగా దేవుని కోరికను తీర్చుటకే తమ బ్రతుకులను పణంగా పెట్టారని లేఖనాలు చెప్తున్నాయి. ఇట్టి స్థితి మన కుటుంబాలలోను ఉండాలన్నదే దేవుని సంకల్పం. అందుకే దేవుడు తన గ్రంథంలో వారిని గూర్చి మనకు బుద్ధికలుగుటకై వ్రాయించి ఉంచారు.. అది చదివినవారు వివేకులవాలని దేవుని ఉద్దేశ్యమైయున్నది.

**✶ నీవు 'అతిశయపడి' దేవదారు పలకల గృహమును కట్టించుకొనుటచేత రాజువగుదువా? నీ తండ్రి అన్నపానములు కలిగి 'నీతిన్యాయముల' ననుసరించుచు 'క్షేమముగా' ఉండలేదా? అతడు దీనులకు దరిద్రులకును న్యాయము తీర్చుచు 'సుఖముగా బ్రదికెను' ఆలాగున చేయుటే "నన్ను తెలిసికొనుటకాదా'**

*ప్రియమైన దేవుని వారలారా! పై లేఖనం దేవునిని ఎలాచేస్తే తెలుసుకుంటామో స్పష్టీకరిస్తుంది. మన బ్రతుకులు అలా ఉన్నవో లేవో మనకై మనం 'నిత్యం' పరీక్షించుకుందాం. మనం చేయునది చేస్తున్నాం కదా అని సరిపెట్టుకోక మనకున్న దాంట్లో అనగా దేవుడు మనకిచ్చినదాంట్లో మనం చేస్తున్నదెంత? అని 'అనుక్షణం' బేరీజు వేసుకొనుటే బైబిలును గ్రహించిన క్రైస్తవుల జీవన పరమార్థం కావాలి. అపుడే దేవుడు మనయెడలను మన కుటుంబాల యెడలను కృపచూపి మనమేమి పొందగలమో చెప్తూ వ్రాయించిన లేఖనం నెరవేర్చుకున్న వారమవుతాము. అదేంటో కూడా చూడండి....*

***✶ 'మీరును' మీ 'దేవుడైన యెహోవా' మిమ్ము నాశీర్వదించి "మీకు కలుగజేసిన 'మీ కుటుంబములును' మీ దేవుడైన 'యెహోవా సన్నిధిని భోజనము చేసి' మీ 'చేతి పనులన్నిటి'యందు సంతోషింపవలెను.***

*జనమే లేని ధనం ఎందుకూ కొరగాదు. జనం లేకుండా ధనం సంపాదించుట ఎవ్వరితరం?*

***✶ సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందే నమ్మిక యుంచుమని ఆజ్ఞాపించుము.***

*పై లేఖనాన్ని బట్టి ఈ శీర్షిక వ్రాయు అవకాశాన్నిచ్చిన దేవునికి స్తోత్రము.*

చందాలు పంపే సమయం ఇప్పుడే.
పంపి క్రైస్తవనాడును బలపర్చండి.

**క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం**

**బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన**

# వియవంతమైన ప్రార్థనకు మార్గము



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

### ప్రార్థన అనగానేమి ?

దేవుని పక్షంగా వున్న విశ్వాసి ఆయనకు ఆరాధన, కృతజ్ఞతా స్తుతులు తెలియజేస్తూ స్తుతిస్తూ, వేడుకొంటూ, పొందుకుంటూ ఉండే ప్రక్రియనే ప్రార్థన అంటాము. దేవుని పక్షాన తానున్నట్లుగా మానవాత్మ బలంగా గళం కలిపి తన సమ్మతిని తెలియజేయడం. దైవారాధనలో, స్తుతిలో తనను తాను మరచిపోవడం ప్రార్థన. పరలోకంలో ఇంతకుముందే దేవుని చిత్తం ఎలా జరుగుతుందో భూమి మీద కూడా అలాగే జరగాలనే దీక్ష ప్రార్థన. దేవుని అవసరాన్ని తీర్చి దేవుని సంతృప్తి పరచడానికి విశ్వాసి నిర్ణయమే ప్రార్థన దేవుని చిత్తమనే బండి కదిలే రైలు పట్టాలే ప్రార్థన.

### ఇహము చేత పాలించబడే పరము :

మానవుని ప్రమేయం లేకుండానే సమస్త చిత్తాన్ని నెరవేర్చగలిగిన అధికారము దేవునికున్నది. అయిన ప్పటికి ఆయన సార్వభౌమాదికారము లో ఆయనతో ప్రార్థనా పూర్వకంగా సహకరించేవారు లేకపోతే ఆయన చిత్తపు నెరవేర్పును తాత్కాలికంగా నిలిపివేయాలని ఆయన నిర్ణయము.

"భూమి మీద మీరు దేనిని బంధింతురో అవి పరలోకమందు బంధింపబడును. భూమి మీద మీరు వేటిని విప్పుదురో అవి పరలోకమందు విప్పబడును" - మత్తయి 18:18-19.

పరలోకము బంధించబడుట, విడిపించబడుట గతం, అగతం. భూమిలో వర్తమానం కావాలంటే ఏమి జరగాలి? భూమి మీద బంధించ బడుట విడిపించబడుట జరగాలి. ఇది జరగకుండా పరలోకంలో జరిగింది తాత్కాలికంగా నిలిపివేయబడింది. దేవుని యొక్క నిర్ణయాలను ప్రార్థనా పూర్వకంగా, జగపనివారిగా ఉండవల సిన వారు కొదువైతే దేవుని నిర్ణయాలు వాయిదా వేయబడతాయి.

దేవుడు, ప్రార్థన చేయగలిగి, ప్రార్థన చేసే వ్యక్తి దొరికేవరకు ఆయన చిత్తాన్ని వాయిదా వేయడమో లేక ఉపేక్షించ డమో చేస్తాడు. ఒకదేశము చాలా సంవత్సరాలు నిష్క్రియా రూపంగా మిగిలిపోయే టట్లుగా, దేవుడు ప్రార్థనాపరుడు దొరికేంతవరకు నిరీక్షిస్తాడు. ఆ వ్యక్తి దొరకగానే బలంగా కదులుతూ క్రియ చేస్తాడు. సైతాను తాత్కాలికంగా అనేక మైన విజయాలు సాధించడానికి అనుమతి స్తాడు. ఎంతవరకు ? ప్రార్థనలో ఆయన తో సహకరించి, సైతాను శక్తులను కదిలించి, అపవాదిని కూల ద్రోసేవరకు ఇలా జరుగుతుంది.

### ప్రార్థించే ప్రజలు :

దేవునికి సంపూర్ణంగా సమర్పించు కుని ప్రార్థించే ప్రజలు దైవచిత్తాన్ని ఎరిగి, దేవుని అవసరము గురించి ప్రార్థించేవారు కావాలి. అలాంటివారి ఆశ ఒక్కటే! దేవుని అవసరాలు తీర్చడం, వారి ఏకైక లక్ష్యం భూమి మీద దేవుని చిత్తం సంపూర్ణంగా నెరవేర్చబడటం. ఇలా ప్రార్థించడానికి ఎంతో సమర్పణ కావాలి. దేవుని చిత్తపు నెరవేర్పే లక్ష్యంగా కలిగి దానికి భిన్నమైనవన్నీ ఉపేక్షించగలిగే మనుష్యులే సమర్పణ కలిగినవారు. ప్రార్థనలో ముఖ్యమైన అంశాలుగా "నీనామం పరిశుద్ధపరచబడును గాక! నీ రాజ్యం వచ్చును గాక! నీ చిత్తం పరలోకంలో నెరవేరుచున్నట్లు భూమియందు నెరవేరును గాక!" (మత్తయి 6: 9-10) అని యేసయ్య చెప్పారు. అదే ప్రార్థనా సారాంశం. ఆయన నామము మహిమ పరచబడాలి. ఆయన చత్తము నెరవేరాలి అని భావించి స్వకార్యాలను ఉపేక్షించేవారే ఇలాంటి ప్రార్థన చేయగలరు. లాంటి ప్రార్థన ఒక పరిశుద్ధమైన వ్యాపారము. దేవునితో సహవాసం చేసేవారే ఈ వ్యాపారపు లోతు తెలిసికొనగలరు. తమ సొంత ఊహల కోసం దేవుని దగ్గర ఎలాగోలాగు పొందుకుందామనుకునే వారు లోతైన ప్రార్థనా జీవితం అసాధ్యం చేస్తారు. వారి కోరిక అంతా దేవా నాకు అది, ఇది, ఇంకా అని అడగటమే!

### అడుగుట మరియు పొందుట :

ప్రార్థన అనగా దేవుని యొద్ద అడుగుట, పొందుకొనుట ఆయన పరిపూర్ణ చిత్తము, దాని నెరవేర్పు. ప్రభువైన యేసు "అడుగుడి మీకివ్వ బడును...' అన్నారు. అడిగి పొందుకొనక పోవడం అనేది ఒక విస్మయకరమైన విషయం. దానికి తేలికగా తీసికో కూడదు. విశ్వాసి దేవునిని అడిగి పొదుకోకపోతే దానికి ఒక ఆత్మ సంబంధ ప్రమాదముగా గ్రహించాలి. ప్రార్థన అనేది పరలోకరాజ్యం గురించి అడగడమే కాదు, రేపటి ఆహారాన్ని ఈ దినమే అడగడం కూడా. వెుదట ఆయన నీఇని సమాధానాన్ని వెదకండి. అప్పుడు మిగతావన్నీ కూడా దొరుకును అని యేసయ్య చెప్పెను. - "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి అప్పుడన్నియు మీకను గ్రహించబడును." (మత్తయి 6:33)

దేవుడు తన పరిపూర్ణ చిత్తం అనే అంశాలనే తప్ప తన అవసరాల మీద లక్ష్యం ఉంచనటువంటి, మానవుడు చేసే ప్రార్థనలో తన సర్వస్వం దేవుని చిత్తముపై నిమగ్నమై వుంటుంది. అతని వ్యక్తిగత అవసరాలు కూడా అప్రధానంగా ఉంటాయి. అతని ఉనికికి అర్థం దేవుని రాజ్యస్థాపన. అతడు ధరించేది, ధ్యానించేది, భుజించేది అంతా దైవరాజ్య స్థాపన కోసమే. అతని కొలనూలు ఒక్కటే ఇది దేవుని పనా? దయ్యపుపనా? ఇది దేవుని రాజ్యస్థాపనకు అను కూలమా? ప్రతికూలమా? అదే అతని ఆలోచన. దేవుని రాజ్యస్థాపనను అడ్డగించే అంశాలను గూర్చి ప్రార్థించడం విషాదం. కానీ అలాంటి ప్రార్థనలు చేసేవారు కోకొల్లలు.

### ప్రార్థన ఒక రైలు పట్టా :

దేవుని శక్తి అనే రైలుబండి కదులుటకు ప్రార్థన ఒక రైలుపట్టా వంటిది. రైలు ఇంజను ఎంతశక్తివంత మైన, పెద్దదైనప్పటికి రైలు పట్టాలేకుండా అది కొంచెము కూడా ముందుకు కదలలేదు. దేవుని యొుక్క అద్భుతమైన అధికారము లో వున్న నిర్ణయు ఏమిటంటే సంఘము తన కోసము ఏర్పాటు చేసిన రైలుపట్టా (అనే ప్రార్థన) మీదనే కదలాలని ఈ పట్టా మనం ఎంత పొడుగ్గా వేస్తే (ఎక్కువగా ప్రార్థిస్తే) దైవశక్తి అంత ముందుకు కదులుతుంది. ఎంత పొట్టిదైతే దేవుని శక్తి అనే బండి అంత తక్కువ కదులుతుంది. ప్రార్థన తక్కువైతే దేవుని కదలిక కూడా తక్కువే. మా యొక్క స్థానిక అసెంబ్లీలో మేము వేసిన ఒక పట్టా ద్వారా దేవుడు నలుగురిని తనవద్దకు నడిపించు కున్నాడు. దీనికన్నా మూడు రెట్లు ప్రార్థనా పట్టా వేయగలిగితే 12 మంది ప్రభువు వద్దకు వచ్చేవారు. 100 రెట్లు ఎక్కువ వేయగలిగితే 400 మందిని దేవుడు నడిపించేవాడు. ప్రార్థన అనే రైలు పట్టాలను 100 శాతం పెంచాలనేదే నా ఉద్దేశ్యమై ఉంది.

**బ్రదర్ యం.ఎ.పాల్ పాస్టర్ (న్యూకవినెంట్ కీపర్స్ క్రైస్ట్‌చర్చి) క్రైస్తవ ఆధ్యాత్మికత యెడల ఆసక్తితో తమ సంస్థకు సంబంధించిన ఆధ్యాత్మిక రచనలు, వివరాలు క్రైస్తవనాడు ద్వారా ప్రచురించుటకు ఇచ్చి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు - క్రైస్తవనాడు**

**లోకోక్తులు**

- **సత్యం తెలియని వాడు అజ్ఞాని గావచ్చునేమోగాని తెలిసి నిరాకరించువాడు నేరస్థుడు.**
- **ఏదో జరగాలని ఎదురుచూస్తూ కూర్చుంటే ఓటమి తధ్యం. ఎది చేయాలో నిర్ణయించుకొని ముందుకు సాగితే గెలుపు తధ్యం.**
- **చిరకాలం జీవించాలని అందరూ కోరుకుంటారు కాని, ముసలివాళ్ళం అవ్వాలని మాత్రం ఎవరూ కోరుకోరు. - జోనాథాన్ స్విఫ్ట్**
- **భూమిమీద మనిషంత గొప్పవాడు లేడు. మనిషిమెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.**

# చాకిరేవు

- ఎడిటర్

# వాక్యం విలువైనది

❒ సంఘాలలో వాక్యం వెనుకబడింది! ❒ ఆచారాలు ముందంజ ❒ ఇంకెన్నాళ్ళు?
❒ ఈ పరిస్థితి మారాలి ❒ అపుడే ప్రభువుకు మహిమ ❒ సంఘస్థులకు మేలు

## ✶ సిగ్గుపడక "రాజులయెదుట" "నీ శాసనములను" గూర్చి నేను మాటలాడెదను

ప్రియమైన దేవునివారలారా! నేడు అనేక సంఘాలయందు వాక్యం కనుమరుగై పోతుందనేది సుస్పష్టం. అవునో కాదో విశ్వాసులే ఆలోచించి గ్రహించవచ్చు. సంఘ కాపర్లనెడి వారెందరో సంఘస్థులను కాపాడుకొనుటకే నానాతంటాలు పడుట కనుబడుతోంది. ఎందకు వారికీ స్థితి అని ఆలోచిస్తే కేవలం బ్రతుకుట కొరకేయని గ్రహించవచ్చు. అత్యధిక శాతం కాపర్లనబడే వారు వారంతటవారే వెళ్ళి వాక్యం చెప్పి క్రీస్తునెరుగనివారిని క్రీస్తులోకి నడిపించినది తక్కువ. ఆవిధంగా ప్రయాసపడితే వీరిద్వారా క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారు వీరిని విడిచి ఎక్కడకెళ్తారు? అలా వెళ్ళుటకు అవకాశము ఒకశాతము మాత్రమే ఉండొచ్చు. మిగిలిన 99 శాతం వీరినంటి పెట్టుకొని ఉంటారనేది నమ్మదగినదే! అటువంటి వారివలన సంఘాన్ని తనకార్యాలతో అభివృద్ధి చేసుకొనుట దేవునికే చెల్లును. ఆలాగున కాపరిచే నడిపింపబడిన విశ్వాసులు సంఘాలలో ఎక్కువ శాతం లేకపోవుటచే సంఘకాపర్లు అనేకచోట్ల సంఘస్థులకు భయపడి వారు ఆడమన్నట్లల్లా ఆడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారని తెలుస్తోంది. ఇక అటు విశ్వాసులదే సంఘాలలో హవా. వారికిష్టమైనపుడు వస్తారు, వెళ్తారు. వారికి పాడాలనిపిస్తే ఛాన్సు ఇవ్వాల్సిందే. లేకపోతే మరుసటిరోజు నుండే కాపర్లకు కనబడరు. మరుసటి వారం మరో సంఘానికి వెళ్ళుటకు కూడా వెను కాడరు. ఇది చాలా విషసంస్కృతి. సంఘాలలో ఈ పరిస్థితి పోవాలి. కొన్ని సంఘాలలోనైతే వారికి కాపరే దేవుడు. దేవుడు బైబిల్లో ఏమిచెప్పాడనేది వారి కనవసరం. కాపరేమిచెప్తే అదే దైవవాక్కు. తర్వాత దినాల్లో ఎక్కడో ఒకచోట తేడావస్తే అంతటి కాపరిని కూడా విడిచిపెట్టుటకు సంకోచించనివారుగా అనేక విశ్వాసులున్నారని వినికిడి. కాపర్లు అలా. విశ్వాసులేమో ఇలా. మరి సంఘాలు అభివృద్ధి జరుగుటెలా? అని వేదన చెందు విశ్వాసులూ అక్కడక్కడ కనబడ్తారు. సంఘాలు ఇలామారుటకు కారణాన్ని అన్వేషిస్తే కాపర్లనడిపింపులో అనేక లొసుగులు కనబడ్తాయని భక్తిపరులైన విశ్వాసులు సాక్ష్యమిస్తుంటారు. విశ్వాసులకు భయపడి వారుకోరినట్లు పాటలకు సమయం, సంగీతం వాయించుటకు సమయం, వాక్యం చదువుకు సమయం, ప్రార్థన చేయుటకు సమయం ఇచ్చుటవలన దేవునివాక్యం చెప్పుటకు సమయం మిగలక త్వరత్వరగా ముగించేస్తానని చెప్తూ ముగించేస్తారు. అందరిని బాగుచేసి ఆశీర్వాదాలకు కారణమైన వాక్యం చెప్పుకొనుటకు తగినంత సమయ మివ్వని ఏ సంఘము క్రీస్తు నందు అభివృద్ధి పొందదు. అటువంటి సంఘాలలో ఉన్న విశ్వాసులు, వారిని నడుపు కాపర్లపరిస్థితి ఎన్నటికిని మారదనేది లేఖనసత్యం. కొందరు కాపర్లైతే తెల్లవారితేచాలు ధనాన్ని వెదజల్లి ఘనులని పించుకుంటున్న క్రైస్తవుల ఇంటికి ఒకటే పరుగు. అక్కడకు చేరిన దగ్గరనుండి సంఘస్థులుగాని, ప్రభువుకార్యాలు గాని వీరికి గుర్తురావు. ఆ ధనవంతుల్ని ధనంకోసం ఏమాత్రం సిగ్గుపడక పొగడ్తలతో ముంచెత్తుతూ తమకొరకు ఆస్తులు కూర్చుకొనుటే వీరిధ్యేయం అన్నట్లు కనబడ్తారట. ఇక ఆ 'అయ్యగారు' ఏమిచెప్పినా ఏం చెప్పారండీ 'అయ్యగారు' ఇన్నాళ్ళు మేము ఎప్పుడు వినలేదండి, ఎప్పుడు బైబిల్లో చూడలేదండి అంటూ ఒకటే భట్రాజు పొగడ్త.

ఆ "అమాయకుడైన" (?) "ధనవంతుడు" వీరినిచూసి వీళ్ళు ఎన్నో సంవత్సరాలనుండి సేవచేస్తున్నారు. అటువంటి వీరికే తెలియని సంగతి నేను చెప్పానని పొంగిపోతూ తన కున్నదంతా వీరికి దోచిపెడుతు ంటారని వీరి సంగతులు సమీపం నుండి చూసిన వారెందరో నవ్వుకొంటూ చెప్పుకొనుట ఆంధ్ర అంతటా కనబడుతుంది. వీరి లాభాపేక్ష ప్రవర్తన వల్ల వీరికిమాత్రం అవేమీ పట్టవు. వీరికెంతసేపూ ధనంవైపే చూపు. ఆ అమాయకుడైన (?) ధనవంతునికేమో నేనుగొప్పగా లేఖనాల్ని చెబుతున్నాననే అహంభావం వస్తుందని వీరిని చూసి సాక్ష్యమిచ్చువారు చెప్తారు. వారు ఇంకా చెప్తూ... వీరు ఎంతసేపూ నా ఇంటిచుట్టూ తిరిగితే వీరు దేవునిసేవ చేసేది ఎప్పుడు? అని కనీసం ఆలోచనా జ్ఞానం లేకపోవుట ధనవంతులైన క్రైస్తవ నాయకులు ఆలోచించరా? అని ప్రశ్నిస్తుంటారు. కాపర్లు తన ఇంటిచుట్టూ తిరుగుట తనకు గొప్పగా అతను, అతని వంటివాన్ని సుళువుగా తమ మాటలతో బోల్తాకొట్టించ గలిగామనే ఆనందం వీరికి. తద్వారా ధనాన్ని అతనినుండి సంపాదిస్తు న్నామా లేదా? అనేదే ముఖ్యమై సేవ పాడవుతుందని వీరు గ్రహించేది ఇంకెప్పుడు అని వేదన చెందు తుంటారు. సేవను పాడుచేస్తే దేవుడు చూస్తూ ఊరకుంటాడా? ఊరుకోడు. కాబట్టే అటు వంటి కోవకు చెందిన వారెందరో తర్వాతకాలంలో ఎందుకూ పనికిరాని విధంగా క్రిందిస్థాయికి వెళ్ళి తమ ఆధిక్యతను కోల్పోతున్నారు. అయినను అనేకులు అహంభావంతో తమ తప్పులను సరిచేసు కోకుండా దేవునియెడల తమనుతాము తగ్గించు కోకుండా ప్రవర్తిన్నారని చెప్పుకుంటు న్నారు.

(ఇంకావుంది)

# ఒకేరోజు నేలరాలిన మూడు తారలు

❍ నటి కల్పన రాయ్ కన్నుమూత ❍ హాస్యనటుడు లక్ష్మీపతి హఠాన్మరణం
❍ 'ప్రేమికులరోజు' హీరో కునాల్ ఆత్మహత్య

రెండు నవ్వుల తారలు నేలరాలాయి, మరో యువ నాయకుడు నింగిని చేరాడు. మూడు విషాదాలు ఒకే రోజు ! 400 పైచిలుకు చిత్రాల్లో నవ్వులు పండించి.... రెండేళ్లకు పైగా అస్వస్థతతో బధపడుతున్న నటి కల్పనారాయ్ ఆర్థిక కష్టాల నడుమ హైదరాబాద్‌లో కన్నుమూశారు. తమ్ముడు శోభన్ (దర్శకుడు) మరణంతో మానసికంగా కుంగిపోయిన హాస్యనటుడు లక్ష్మీపతి తానూ సోదరుడిని చేరుకున్నారు. 'ప్రేమికుల రోజు'లో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన యువ కథానాయకుడు కునాల్ ముంబైలో ఆత్మహత్య చేసుకున్నారు.31 సంవత్సరాల కునాల్‌కు భార్య అను, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలను అన్వేషిస్తున్నామని పోలిసులు తెలిపారు.

# పురస్కార గ్రహీతలకు ఘన సత్కారం

(మొదటి పేజీ తరువాయి...)

వైద్యంలో ముందంజలో వుండగా మరో వైద్యుడు ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించినవారు కావడం విశేషమన్నారు. ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి.శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ కృషి పట్టు దల వుంటే అవార్డులు వాటంతటవే వస్తాయన్నారు.

డాక్టర్ ఆదినారాయణ ఆయన విశిష్ట సేవలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయన్నారు. ఈ కార్య క్రమంలో సర్జరీ విభాగం హెడ్ ఆఫ్‌ది డిపార్ట్ మెంట్‌గా వ్యవహరించిన డాక్టర్ టి.ఎస్. ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి డాక్టర్ ఎం.ఆనందరావు, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ అర్జున్, డాక్టర్ లక్ష్మీ రాజ్యం తదితరులు పాల్గొన్నారు. సర్జరీ వార్డు హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ఇప్పటివరకు హెడ్ ఆఫ్‌ది డిపార్ట్ మెంట్‌గా వ్యవహరించిన డాక్టర్ టి.ఎస్. ప్రసాద్ ఇటీవల పదవీవిరమణ చేయడంతో ఆ బాధ్యతలను అదే విభాగానికి చెందిన సర్జన్ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ స్వీకరించారు. సర్జరీవార్డు ఒకటో యూనిట్‌కు శ్యామ్‌ప్రసాద్ ఛీఫ్‌గా వ్యవహరించనున్నారు.

# తెలుసుకుందాం!

## సైన్స్

- ❖ మేఘాలలోకి వదిలిన గాలిపటాలు విద్యుదావేశం కలిగి ఉంటాయని బెంజిమిన్ ఫ్రాంక్లిన్ నిరూపించారు.
- ❖ క్రీ.శ. 1600లో 'గిల్‌బర్ట్' స్థావరవిద్యుత్తుకునామకరణం చేసారు. స్థావర విద్యుత్తుంటే ఘర్షణవలన ఏర్పడిన విద్యుత్తు.
- ❖ "లీడ్స్" ద్వారా ఫిలమెంటులో విద్యుత్ ప్రవహింప జేస్తుంది.
- ❖ లైకా అనె రెండు సంవత్సరాల కుక్క 1957లో రష్యా ఆధ్వర్యంలో అంతరిక్షంలోకి వెళ్ళింది.
- ❖ తేనేలో ఉండే చక్కెర 'ఫ్రక్టోజ్'
- ❖ బోస్టన్ (అమెరికా) లో మొట్ట మొదటి సారిగా 1954 డిసెంబర్ 23 న కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది.

## రాజ్యాంగం

- ❖ మన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను 'అమెరికా' దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు.
- ❖ ఇండియా పరిపాలనా వ్యవస్థపై బ్రిటిష్ వారిప్రభావం అధికం.
- ❖ ఇండియాకు రాజ్యాంగం ఉండాలన్న భావనను 1940 ఆగష్టు త్రిపాదన ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది
- ❖ పూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని కాంగ్రెస్ 1929 న లాహోర్ సమావేశంలో ఆమోదించింది.
- ❖ 84వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చత్తీస్ ఘడ్, ఉత్తరాంచల్, జార్ఖండ్ రాష్ట్రాలను ఏర్పరచింది.
- ❖ జిల్లా కలెక్టర్ పదవిని సృష్టించింది వారెన్‌హేస్టింగ్స్.

## చరిత్ర

- ❖ ఇండియానందు మొగల్ రాజులు నిర్మించిన తొలి పాలరాతి కట్టడం "ఖియాజ్ బేగ్ సమాధి"
- ❖ చైనా యాత్రికుడు ఫాహియాన్ ఇండియాను క్రీ.శ.5వ శతాబ్దంలో దర్శించాడు.
- ❖ 1883 లో కార్ల్ మార్క్స్ లండన్‌లో మరణించారు.
- ❖ జస్టిస్ పార్టీని స్థాపించింది ఎన్.జి. రంగా.
- ❖ మొదటి ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్.
- ❖ రెండో ప్రపంచయుద్ధకాంలో అమెరికా అధ్యక్షుడు ఎఫ్.డి.రూజ్‌వెల్ట్.

## జి.కె.

- ❖ భారతదేశంలో అత్యధికంగా వరదలకు లోనయ్యే రాష్ట్రం అస్సోం.
- ❖ ప్రపంచంలోనే అతి పెద్ద యురేనియం నిక్షేపాలు గల ప్రాంతం "ఒలంపిక్స్ డ్యాం యురేనియం గనులు (ఆస్టేలియా)".
- ❖ అతి ప్రకాశవంతమైనన గ్రహం శుక్రుడు.
- ❖ అత్యధిక శాతం భూమిని సాగుచేసే రాష్ట్రం పంజాబ్.
- ❖ భూమికి అతి చేరువగా శుక్రగ్రహం ఉంది.
- ❖ భారతదేశంలో మొదటి చలన చిత్రం ఆలంఆరా ను నిర్మించిన సంవత్సరం 1931.

*సేవకులను మరియు విశ్వాసులను "క్రీస్తులో చంపుతూ" "భౌతిక సంబంధ ఆశలతో" పెంచుతూ "సాతాను తంత్రాలకు" పడిపోతున్న మినిస్ట్రీల కధాకమామీషు* త్వరలో....

**చర్చిల పేరున బిల్డింగులు ఆస్తులు కావా?**

*చదవండి! చదివించండి!! తెలుసుకొని ఆశ్చర్యచకితులుకండి!!!*

**సువార్తంటేనే ఎరుగని మినిస్ట్రీలు. సేవకుల సదస్సులంటే బహుప్రియం. ప్రభువైన యేసు చేయమన్నదేమిటి? ఈ మినిస్ట్రీలు చేస్తున్నదేమిటి? బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరణ. దేవుని సేవ పేరున జరుగుతున్న మోసాలకు 'పేరడీ' వివరణలతో చెక్ పెట్టనున్న క్రైస్తవనాడు. మీ కాపీలకై నేడే త్వరపడండి. చందాదారులై ప్రోత్సహించండి. తగురశీదు తప్పనిసరిగా పొందండి. బైబిలు ప్రామాణికంగా సంచలనాత్మక వివరణలు.**

**"పరలోకపు పేరడీ కధలు" శీర్షికలో.**

**విమర్శకుల మనోనేత్రాలు వెలిగించేందుకు మరియు భక్తులైన విశ్వాసుల్ని దేవునిలో బలపరచే "దేవుని జ్ఞానపు లోతులు" సుళువుగా ఎరుగునట్లు, "ప్రభువు వాక్యము" (చర్చిలపేరున బిల్డింగులు కాదు) శీఘ్రముగా వ్యాపించు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి.**

# డియర్ ఎడిటర్...

✶ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము

**డి. రవీంద్ర, కామారెడ్డి, నిజామాబాద్**

*ఎడిటర్ గార్కి, క్రైస్తవనాడు పత్రికను చదివాను. అక్షరాల్లో కొనిచోట్ల ప్రింటింగుల్లో తప్పులుదొర్లాయి. సరిగా ప్రూఫ్‌రీడింగ్ చూడాలని తెలియజేస్తున్నాను. నాకు మీ క్రైస్తవనాడు ఉచితంగా పంపగలరా? నావద్ద డబ్బులు ఉన్నాయి. కానీ కట్టదలుచుకోలేదు. అయినా నాకు ఉచితంగా పంపగలరా? మీ జవాబుకోసం ఎదురుచూస్తుంటాను.*

**జవాబు:- డి. రవీంద్రకు, మీరు వ్రాసిన ఉత్తరంలో చేసిన సూచనకు సంతోషం. మీరు వ్రాసిన ఉత్తరం క్రైస్తవనాడు తొలినాళ్లది. ప్రూఫ్‌రీడింగులో ఎంతో అభివృద్ధి నాటినుండి నేటివరకూ చూస్తే మీకే స్పష్టంగా కనబడుతుంది. మీరు డబ్బులున్న వారయిననూ, మాకు పంపకపోయిననూ నాటినుండి అనగా మీ ఉత్తరం అందినప్పటినుండి (నేటికి 1/2 సంవత్సరాలయింది) పంపుతున్నాము. మీకు అన్ని పత్రికలు అందే ఉంటాయని నమ్ముతున్నాం. ఎందుకంటే ఏ కారణంచేతనైనా మేము పంపిన పత్రికతలు పాఠకులకు అందకపోతే తిరిగి మా కార్యాలయానికి వస్తాయి. మీ దగ్గరనుండి ఇప్పటివరకు మాకు ఒక పత్రికా తిరిగిరాలేదు. కాబట్టి క్రైస్తవనాడులన్నియు మీకు అందిఉంటాయని మా ప్రగాఢ విశ్వాసం. క్రీస్తు యెడల మాకున్న ప్రగాఢ విశ్వాసమే మీరు డబ్బులు పంపకపోయినా క్రైస్తవనాడును మీకు పంపుతున్నాం. క్రైస్తవనాడు "మన పత్రిక" అందుకే క్రీస్తు ప్రేమను బట్టి మీకు పంపుతూనే ఉన్నాం. పత్రికా పరిచర్య ఎంతో భారంతో కూడుకొన్నది. ప్రభువు కృపను బట్టి మాకది సులువుగా ఉంది. ప్రభుత్వం అనుమతితో పత్రిక రేటు నిర్ణయించాం. ఆదరించి ప్రోత్సహించవలసిన బాధ్యత పాఠకులందరిపై ఉందని గుర్తెరగాలి. "పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యత" అను వాక్యమందలి భయభక్తులతో మేముజీవిస్తున్నాం. క్రైస్తవ కుటుంబాలన్నియు ఆలాగుననే జీవించాలని మిగుల ఆపేక్షించుచున్నాము. ఆలాగున చేయువారు దేవుని చిత్తమెరిగి దానిని తమ తమ బ్రతుకులతో నెరవేర్చుకొనువారనుటలో సందేహమెందుకు? ఆలోచించాలి. మీరు కనీసం మరలా ఒక ఉత్తరమైనా వ్రాస్తే సంతోషిస్తాము. ఉంటామరి!**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

**ఆర్. అబ్రహాము, నర్సీపట్నం, విశాఖజిల్లా**

*ప్రభువునందు ప్రియులు, క్రైస్తవనాడు ఎడిటర్ గార్కి, దైవాశీస్సులు, మీరు బాగున్నారా? నేను నర్సీపట్నం పరిసరాల్లో కరపత్రాలు పంచుట,ప్రార్థనా కూడికలు జరుపుతున్నాను. మిమ్మల్ని చాలా కాలానికి జ్ఞాపకం చేసుకొన్నాను. మీరు ప్రతిదినం రాత్రిపూట చేయు వ్యక్తిగత కుటుంబ ప్రార్థనల్లో నన్ను జ్ఞాపకముంచుకోండి. మరలా మీ ఇంటికి వచ్చినపుడు నేను ప్రార్థనలో పాల్గొంటాను. మీరు ఆదరించిన విధానం నేను మరువరానిది. మీ కుటుంబానికి కృతజ్ఞులు.*

**జవాబు :- అబ్రహాముకు, మీరు అప్పుడప్పుడు ఉత్తరాల ద్వారానైనా మమ్మల్ని గుర్తుంచుకొంటూ ప్రభువు పనిలో మిమ్మల్ని పురిగొల్పుతున్నారు. అందునుబట్టి దేవునికి స్తోత్రము. మీ ఉత్తరాలు చూసినా చదివినా మీరు మాపై చూపుతున్న ఆదరణ కనబడుతుంది. మీరు విశాఖ వచ్చినపుడు ఫోన్ చేసి వచ్చి కలవండి. మా కుటుంబం కొరకు మాత్రమే కాకుండా క్రైస్తవనాడు కొరకు ప్రార్థించమని మిమ్మును వేడుకుంటున్నాను.**

✶ *నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును.*

**వి. పద్మావతి టీచర్ హెచ్.ఎమ్, నక్కపల్లి**

*దేవుని పేరిట ఎడిటర్ గార్కి, ఒకసారి నేను నా స్నేహితుల నుండి మీ క్రైస్తవనాడు పత్రికను చదివియున్నాను. అందులో ఉన్న అనేకమైన ఆత్మీయ సంగతులు మేము తెలుసుకొనియున్నాము. కావున ప్రతినెలా క్రైస్తవనాడు చదివి అందులోని సంగతులు తెలుసుకోవాలని కోరుచున్నాము.*

**జవాబు :- వి. పద్మావతి, హెచ్.ఎమ్.కు, మీ ఉత్తరం మాకెంతో ఆదరణ కల్గించింది. స్నేహితుల ఇంట్లో క్రైస్తవనాడు చదివి స్పందించారు. అందుకు సంతోషం. ఆత్మీయ విషయాలు గ్రహించానన్నారు. ఇంకా సంతోషం. మీ ఉత్తరం అందినప్పటినుండి క్రైస్తవనాడు పంపుతూనే ఉన్నాం. మీకు అందుతున్నాయనే మా నమ్మిక. స్కూలు హెచ్.ఎమ్. అయిన మీకు మేము వ్రాసిన బైబిల్లో గల ఆత్మీయ సంగతులు నచ్చుతున్నాయని తెలిసి సంతోషం కలిగింది. దేవుని ప్రేమించువారికి అనగా వాక్యాన్ని ప్రేమించువారికి క్రైస్తవనాడు ఒక సులువైన మార్గదర్శి. క్రైస్తవనాడును స్థాపించుటలో గల ముఖ్యోద్దేశము అదే. అందువల్ల మీరు వ్రాసిన ఉత్తరం మమ్మెంతో ఆనందింపజేసింది. దాబోవు రోజుల్లో మరెన్నో బైబిల్లో గల గూఢాంశాలు, ఆత్మీయ విషయాలు "మన క్రైస్తవనాడు"లలో వస్తాయి. క్రైస్తవనాడు క్రీస్తుకు మహిమ తెచ్చుటకు తనవంతు పాత్ర నిర్వర్తిస్తుంది. అందులో మనమంతా భాగస్తులమే. క్రైస్తవనాడు మన పత్రిక అని అందరూ భావించి బలపర్చాలి. మీబోటివారి సహాయసహకారాలు మాకెప్పుడు కావాలి. మా కొరకు ప్రార్థించండి.**

✶ *నాకుమారుడా, "జ్ఞానమును" సంపాదించి "నాహృదయమును" సంతోషపరచుము*

**క్రైస్తవ సత్య గ్రంథశాల**

పంతులు గారి మేడ బస్టాప్ ఎదురుగా శ్రీ కృష్ణ స్టీల్స్ వెనుక పాత గాజువాక-26 (ఎన్.హెచ్.-5 ఆనుకొని)

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019
సెల్ : 9391420169,9396235152

**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

S. VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065

## గుళ్ళపల్లి మోజెస్ చౌదరి & డా॥ జానివేడ్‌స్లోన్ ప్రసంగాలతో విజయవంతమైన

# "ఆధ్యాత్మిక మహోత్సవములు"



ప్రసంగిస్తున్న డా॥జానివేడ్ స్లోన్ మరియు మోజెస్ చౌదరి

**క్రైస్తవనాడు, ప్రతినిధి, విశాఖ:** మరనాత విశ్వాస సమాజము ఆధ్వర్యంలో విశాఖ సాగరతీరంలో విజయవంతంగా సభలు జరిగాయి. డా॥ జానివేడ్‌స్లోన్ తన ప్రసంగంతో అధ్యంతమును విశాఖ విశ్వాసుల్ని ఆకట్టుకున్నారు. మోజెస్ చౌదరి మధ్యమధ్యలో పాటలకు వివరణనిస్తూ ఉత్తేజ పరిచారు. చలికాలమైనా అందునా బీచ్‌లో సభలు జరపాలంటే ఎంత ధైర్యముండాలి! ప్రభువు కార్యాలేమైనా తలపెట్టువారికి ఇవి షరా మామూలే. మనం విశ్వాసంతో తలపెడితే ప్రభువే తనకు మహిమ తెచ్చుకొనుటకు విజయవంతంగా నడిపిస్తారనుట ఈ సభలలో బుజువైంది. జనవరి నెలంతా విశాఖలోనున్న విశ్వాసులకు ఆధ్యాత్మిక అభివృద్ధేననుట అతిశయోక్తి కాదు. మొదట బ్రదర్ అనిల్‌కుమార్, పిమ్మట గుళ్ళపల్లి మోజెస్‌చౌదరి, అటుపిమ్మట బ్రదర్ ఎన్. జయపాల్ (చెన్నై), తర్వాత బ్రదర్ పాల్ దినకరన్, ఇవాంజెలిన్ దినకరన్‌ల ప్రసంగాలు వినుట విశాఖ విశ్వాసు లకు సంపూర్ణానందమిచ్చాయి. వారందరిచే విన్పింప జేసిన దేవునికి స్తోత్రము. రాబోవు దినాల్లో ప్రతి ప్రాంతంలో ఇవ్విధంగా సభలు జరగాలని ప్రభువును వేడుకొనుట మరువరాదని విశ్వాసులు చర్చించుకొనుట వారి ఆధ్యాత్మిక ఎదుగుదలను తెలియజేస్తుంది.

సభా వేదికను విశాఖలో ప్రముఖులు అలంకరించారు. బ్రదర్ ఎం.ఎ.పాల్ (పాస్టర్) అధ్యక్షత వహించారు.



హాజరైన విశ్వాసులు

# నూతన సంవత్సరంలో నమ్మకత్వంలో నూతనత్వం

**పాస్టర్ మాదం భాస్కర్**

నమ్మకత్వంలో నూతనత్వం అనే అంశాన్ని ఇప్పుడు మనం ధ్యానిద్దాం. మానవుని జీవితంలో నమ్మకత్వం అనేది భౌతికంగానూ, ఆధ్యాత్మికంగానూ చాలా ప్రాముఖ్యమైన విషయం. మన భవిష్యత్ కేవలం నమ్మకత్వం మీదనే ఆధారపడి ఉండటం గమనార్హం. ఎప్పుడైతే నమ్మకత్వంలో నూతన శైలిని అవలంభిస్తూ ఆధునిక యుగంలో (కృపాయుగములో) ముందుకెళుతూ ఉంటామో అప్పుడు మనుష్యుల దయయందును, దేవుని దయ యందును వర్ధిల్లుతూ మన లక్ష్యాన్ని చేరుకునే క్రీస్తు బిడ్డలమవుతాము.

ఏఏ విషయాల్లో నమ్మకత్వములో నూతనమైన విధానాన్ని అనుసరిస్తూ ముందుకెళ్ళాలో క్రింది విధముగా ధ్యానించగలము.

1. దేవునియందు నమ్మకత్వం :

జీవితంలో మొట్టమొదటిగా ప్రతి మనిషి లేక దేవుని బిడ్డనని చెప్పుకొనే ప్రతి విశ్వాసి దేవునియందు నమ్మకము కలిగివుండాలి అనగా ఆ నమ్మకము పరిపూర్ణమైనదిగా ఉండాలి. అబ్రహాము దేవుని నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను. అబ్రహాము విశ్వాసమే ఆయనను నీతిమంతునిగా చేసింది. అదే ఆయనకు నీతివస్త్రమైంది. దేవుని మాట యందు అబ్రాహాముకు నమ్మకముంది. దేవుని వాగ్దానమందు ఆయనకు నమ్మకముంది. హెబ్రీ 10: 22. అందుకే వాగ్దానపుత్రుడైన ఇస్సాకుకు 100 సంవత్సరాల వయస్సులో తండ్రి కాగలిగాడు. వృద్ధాప్యమందు పుట్టిన తన ఏకైక ముద్దుల కుమారుడైన ఇస్సాకును బలిగా ఇమ్మని చెప్పి, అబ్రాహాము విశ్వాసాన్ని పరీక్షించినప్పుడు ఏ మాత్రు అల్పవిశ్వాసు లేకుండా ఇస్సాకును బలిగా ఇచ్చుటకు సిద్ధపడ్డాడు. పరీక్ష నెగ్గి నమ్మకత్వం కలిగి వున్నాడు. దేవుడు నమ్మదగినవాడు (1 కొరింథీ 10:13) కాబట్టి మాట తప్పనివాడు కాబట్టి ఆకాశమును, భూమియు గతించినా దేవుని మాటలు గతింపనేరవు.

ప్రియులారా! నేటి సమాజంలో సంఘంలో ఇంకా అనేకులు దేవుడిని, దేవుని వాక్యాన్ని, వాగ్దానాన్ని నమ్మడము లేదు. అందుకే వారు నీతిమంతులు కాలేకపోతున్నారు. దేవుని అద్భుత కార్యాలను చూడలేక, దైవాశీర్వాదం పొందుకోలేక ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నారు. అందుకే అపొస్తలుడైన పౌలు 1 తిమో 1:11లో సందేహించుచున్న నేటి ప్రజలను హెచ్చరిస్తూ.... దేవుని వాక్యము నమ్మదగినదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది అని తెలియపరుస్తున్నాడు. గనుక ప్రియపాఠకా! ఇక ఈ నూతన సంవత్సరములోనైనా దేవునియందునీ నమ్మకత్వాన్ని నిరూపించుకుని అబ్రాహాము వలె ఆశీర్వాము పొందుకో. అందుకొరకే దేవుడు నిన్ను ఈ నూతన సంవత్సరములో ప్రవేశపెట్టి, నీకు ఆయుష్కాలిచ్చాడని గుర్తుంచుకో.

2.స్త్రీ విషయములో నమ్మకత్వం :

దేవుడు పురుషుని మట్టి నుండి నిర్మిస్తే స్త్రీని అదే పురుషుని ప్రక్కటెముకలో నుండి నిర్మించి మానవజాతిని సృష్టించారు. స్త్రీ ఎముకలో నుండి వచ్చినది కాబట్టి మానవ సృష్టిలో చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. దేవుడు సృష్టించిన ఆడా, మగ జాతుల్లో ఏ ఒక్క జాతిని కించపరచలేదు. పక్షపాతము లేని దేవుడు వారిని సమానైన ఉద్దేశముతోనే నిర్మించాడు. ఆది కాండము 2:18లో మనము చూచినట్లయితే 'సాటియైన' అనే మాట గమనిస్తాము. పురుషునికి స్త్రీని సాటిగా నిర్మించడములో ఎంతో పవిత్రత, ఐక్యత ఇమిడివున్నాయి. అందుకే పురుషుడు స్త్రీని తల్లిగా, చెల్లిగా, స్నేహితురాలిగా, ఆత్మీయురాలిగా భావించి ఆమె పట్ల తన నమ్మకత్వాన్ని కాపాడుకోవాలి. ఎదురుగా కనబడుతున్న ఇతర స్త్రీలను పవిత్రమైన మనసుతో గౌరవించి మాట్లాడటం మెచ్చుకోతగిన విషయం.

ముఖ్యంగా భార్య విషయములో మనము చాలా ఓర్పు, నేర్పు కలిగి జాగ్రత్తగా ప్రవర్తించువారమై ఉండాలి. ఎందుకంటే భార్య, భర్తకు దేవుడిచ్చిన బహుమానము. అలాగే భర్త కూడా భార్యకు దేవుడిచ్చిన బహుమానము. సగభాగముగా ఇచ్చాడు కాబట్టి ఆమె పట్ల ప్రేమతో కూడుకున్న సమభావన అవసరం. ప్రత్యేకముగా లైంగికపరమైన దాంపత్య జీవితములో ఎంతో నమ్మకత్వం అవసరం. పవిత్రమైన ఒక అవగాహన ఇరువురి మధ్య లేనట్లయితే వారితో పాటు, వారి పిల్లలు, పెద్దలతో సహా కుటుంబమంతా విచ్ఛిన్నమైపోయే ప్రమాదముంది. తద్వారా దేవునికి అవమానం, దేవుని బిడ్డలైన మనకు శాపం.

ప్రియమైన భార్యాభర్తల్లారా! దయచేసి క్రింది రెఫరెన్స్ ఆక్యాలు ఒకసారి చదివి ధ్యానించండి. సామె 1:30; సామె 5:18-20; మరియు ఎఫెసీ 5:28-31 వరకు.

దైవసేవకులు మరీ జాగ్రత్తగా స్త్రీల పట్ల తమ నమ్మకత్వాన్ని కాపాడుకోవాలి. చర్చి ఆరాధనల్లోనూ, పండుగల్లోనూ, గృహదర్శనాలు చేస్తూ మాట్లాడుతున్నప్పుడు, ఏకాంతంగా వారితో చర్చిస్తున్నప్పుడు దేవుని యెదుటను, స్త్రీల యెదుటను తమ నమ్మకత్వాన్ని నిరూపించుకొనువారై, కాపాడుకొనువారై వుండాలి. ఈ నమ్మకత్వం నిత్యము అనగా జీవితాంతం వరకు కాపాడుకొనువారై వుండాలి. అదే నమ్మకత్వంలో నూతనమైన విధానము.

# మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-26

- ఎడిటర్

✶ నీ (దేవుని) కొరకు కనిపెట్టువారిలో ఎవడును సిగ్గునొందడు. హేతువు లేకుండనే ద్రోహము చేయువారు సిగ్గునొందుదురు

## విదేశీయులతో బహిరంగ సభలెక్కడ?

### 1 .....క్రీ.శ. 2007 ఒక సమీక్ష

ప్రభువునందు ప్రియులకు, మునుపటి సంచికల్లో నేను వ్రాసిన శీర్షికలపై మీరు చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు. మునుపు ఇదే శీర్షికలో విదేశీయులు వచ్చి మన ప్రాంతాలలో బోధించుటను గూర్చి నేను వ్రాసిన వాటిని ఎందరో సమర్థించారు. నేనేమి వ్రాసినా ముందుగా అవి లేఖనాను కూలంగానే ఉంటాయి. తరువాత రాజ్యాంగానికి లోబడి ఉంటాయి. తద్వారా దేశ సార్వభౌమత్వానికి వన్నె తెస్తాయే గాని ఎట్టి పరిస్థితుల్లోనూ భిన్నంగా ఉండవు. ఈ విషయంపై ఎందరో విజ్ఞులు మాపై కురిపించిన ప్రశంసలే నిదర్శనం. వారలా ప్రశంసలు కురిపిస్తుంటే ఇట్టి భాగ్యాన్ని నాకు, నా కుటుంబానికి ఇచ్చుటకు మేము ఏపాటివారమనిపిస్తుంది. మా హృదయం ప్రభువైన యేసుక్రీస్తు యెడల కృతజ్ఞతతో నిండిపోతుంది. మా హృదయాలలో నిండి, తద్వారా మాలో ఉండి నడిపిస్తున్న మన మన ప్రభువైన యేసుక్రీస్తుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. క్రైస్తవ కుటుంబాలలో మమ్మును చేర్చి, తనకు తన ద్వారా మన తండ్రియైన దేవునికి మహిమా ఘనతా ప్రభావములు ఆపాదించుకుంటున్న దేవునికి స్తోత్రములు. ఇక వివరణలోకి వెళ్దాం.

క్రీ.శ. 2006లో విదేశీయులు పాల్గొన్న అనేక సభలు అర్థాంతరంగా ఆగిపోయాయి. కారణం సరియైన పర్మిషన్ లేకపోవుటయే! దానికి సంబంధించి క్రైస్తవనాడులలో సీరియల్‌గా వ్రాశాను. ఇక క్రీ॥శ॥ 2007లో చూస్తే విదేశీయులతో బహిరంగ సభలే లేవు. వారికి బోధించు టకు అవకాశం లేదు. అటువంటప్పుడు వారెందుకు వచ్చి తమ ధనం ఖర్చు పెడతారు? చెప్పండి. అందువల్ల వారు రావట్లేదు. కొన్ని ప్రాంతాలందు విదేశీయులతో జరిగినను లోపాయకారీగా మాత్రమే జరిగాయని తెలుస్తుంది. విదేశీ యులతో నిర్భయంగా సభలు జరుపుకొను అవకాశమే లేకుండా పోయింది. మునుపు విదేశీయులతో సభలను నిర్వహించు వారిని ఇప్పుడెందుకు సభలు నిర్వహించుట లేదు అని ప్రశ్నిస్తే తెల్లమొహం వేయుట తప్ప జవాబేమి ఇవ్వగలరు? ఆలోచంచండి! విదేశీయు లొస్తున్న రోజుల్లో ఆ ఉజ్జీవమని, ఈ ఉజ్జీవమని లేక ఇంకేదోయని రకరకాల పేర్లతో క్రైస్తవులను మేల్కొలుపుతున్నామని చెప్పుకొనువారెందరో! ఇప్పుడు క్రైస్తవులకు ఆ ఉజ్జీవాలు అక్కరలేదా? అక్కరత ఎప్పుడూ ఉంటుంది. కానీ వీరిచే సభలు జరిపించుటకు ధనం మంచినీళ్లలా వెదజల్లే విదేశీయులే కరవయ్యారని, వీరిని బేరీజు వేస్తూ చూస్తున్నవారు బహిరంగంగానే క్రీ॥శ॥ 2007లో చర్చించుకున్నారు.

ఇప్పుడు ఆలోచించండి ప్రియులారా! క్రీ.శ.2007లో సభలు జరగకపోవుటకు కారణం ఏమిటో.... మీకు ఇట్టే అర్థమయిపోవుట్లేదూ! వీరు తమ దగ్గరున్న ఆస్తులను ఖర్చుచేసి సభలు జరపించలేని అశక్తులా? లేక ఆస్తులు తరగిపోతాయని భయమా? లేక క్రైస్తవులకు క్రీ.శ. 2007లో ఉజ్జీవం అవసరం లేదా? బాగా ఆలోచించాలి. ఆస్తులు తరిగిపోతాయి కదండీ! అందుకే క్రీ.శ. 2007లో వీరు సభలు జరపించలేదేమోనని మీకని పిస్తుందా! అయితే అత్యధికశాతం సభా నిర్వాహకులు పుట్టుకతోనే మల్టీ మిలియనీర్లు కాదే! క్రీస్తును నమ్మిన తరువాతే కోటీశ్వర్లయ్యారు. అందులో కొంతైనా క్రీస్తు కొరకు ఖర్చుపెట్టకపోవుట ఎంతవరకు సమంజసమని సేవాభారం కలిగి లేమిలో కూడా పరిచర్య జరగిస్తున్న వారెందరో ప్రశ్నిస్తున్నారు. వారి ప్రశ్నకు ఎవరు జవాబివ్వగలరు? మనం ఈ లోకంలోనికి ఏమీ తేలేదు. ఏమీ పట్టుకుపోమని విశ్వాసులకు బోధించుటకేనా వీరు ఆలోచించ రాయని ప్రశ్నిస్తున్నారు. సభల పేరున కోట్లాది రూపాయల ఆస్తులు కూర్చుకొన్న వారెందరో ఆంధ్రా అంతటా కనబడ తారని విశ్వాసులు బహిరంగంగానే నేడు మాట్లాడు కొంటున్నారు. నాది నాది అనుకొను వారెందరో ఏదీ తమది కాదని లోకాన్ని విడిచి వెళ్లిపోతున్నారు. వీరు కూర్చుకున్న ఆస్తులు వీరి పట్టి ఉంచలేకపోతున్నాయి. ఎంత ఘనమైన వైద్యం చేయించుకున్నా వెళ్ళిపోక తప్పట్లేదు. చనిపోయిన తరువాత పాడుతున్నారు యాత్రికులమని. బ్రతికున్నప్పుడు పాడాల్సిన పాట అది. నిరంతరం గుర్తుంచుకొనవలసిన దేవుని మాటది. ఖరీదైన కార్లు, మేడలు, విలాసవంతమైన గృహోపకరణాలు జీవం వున్నంతవరకే సుమా! జీవం లేకపోతే నిష్ప్రయోజనమైన ఈ శరీరం వీధిలో దర్శనానికి ఉంచుతారని ఎరగంది ఎవరు? అది నిత్య సత్యం.

(ఇంకావుంది)

✶ ఈ జీవితకాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైనయెడల మనుష్యులందరి కంటె దౌర్భాగ్యులమై యుందుము

✶ నేను దేవునియందు నమ్మికయుంచియున్నాను. నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?

క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ అధినేతలు బ్రదర్ ఎం. దేవదాస్ & సిస్టర్ సరోజినిదంపతులు క్రైస్తవ ఆధ్యాత్మిక ఎదుగుదలకు అవుసరమైన తమ సంస్థకు సంబంధించిన రచనలు, మినిస్ట్రీ పరిచర్యా వివరాలు క్రైస్తవనాడుకు తెలియజేసి ప్రచురించుటకు సహకరిస్తున్నందున వారికి కృతజ్ఞతలు

-క్రైస్తవనాడు



## కరెంట్ అఫైర్స్

- మూడు దశాబ్దాలకు పైగా ఇండొనేషియాను పాలించిన మాజీఅధ్యక్షుడు మొహమ్మద్ సుహార్తో జనవరి 27 ఆదివారం జకార్తలో మరణించారు. సుహార్తో 1921 జూన్ 8వ తేదీన మధ్య జావా ద్వీపంలోని ఓ రైతు కుటుంబం లో జన్మించారు. యువకుడిగా సైన్యంలో చేరారు. 1965 లో ఆర్మీ జనరల్ అయ్యారు 1996లో తొలి అధ్యక్షుడైన సుకర్ణోను పదవీచ్యుతుణ్ణి చేసి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. ఆరుసార్లు దేశాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఆంధ్రప్రదేశ్ సినీ తారల మధ్య రాజకీయ వివాదం ఏర్పడింది. మెగాస్టార్ చిరంజీవి రాజకీయరంగ ప్రవేశంపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేసిన నటుడు రాజశేఖర్‌పై చిరు అభిమానులుగా భావిస్తున్న కొందరు వ్యక్తులు దాడిచేశారు. ఈ దాడిలో రాజశేఖర్ భార్య, కుమార్తెలకు గాయాలు అయ్యాయి. ఈ సంఘటనను నటుడు చిరంజీవి ఖండించి, రాజశేఖర్‌కు క్షమాపణలు చెప్పారు. ఈ సంఘటన సినీ వర్గాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది.
- ప్రముఖ గేయరచయిత వేటూరి సుందర రామూర్తి 72వ జన్మదినం సందర్భంగా విశాఖలో ఒక సాంస్కృతిక సంస్థ గండపెండేరం తొడిగింది.
- 60 ఏళ్లగా భద్రపరిచిన మహాత్ముడి చితా భస్మంలో కొంత భాగాన్ని గిర్‌గావ్ చౌపాటీ వద్ద అరేబియా సముద్రంలో కలిపారు. అంతకుముందు అస్తికల కలశాన్ని ఊరేగింపుగా గిర్‌గావ్ చౌపాటీకి తరలించారు. మహాత్ముడి పెద్ద కుమారుడు హరిలాల్ మనవరాలైన నీలమ్‌బెన్ (75) కలశంలోని చితాభస్మాన్ని కలిపారు.
- శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడి) అధ్యక్షుడిగా పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్‌బాదల్ తనయుడు, రాజ్యసభ సభ్యుడు సుఖబీర్ సింగ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.
- పాకిస్థాన్ క్రికెట్‌జట్టు కెప్టెన్ తనను పెళ్లిచేసుకున్నాడని హైదరబాద్ అమ్మాయి ఆయేషా ఆరోపించింది.

## ముదిరి పాకాన పడుతున్న తెలంగాణం!

సమాచారం టూకీగా...

***కాంగ్రెస్ :*** *కాంగ్రెస్ లోనే విబేధాలు! మౌనంవహించమన్న వై.ఎస్.! మేడమ్ హుకుం పర్యవసానం అంతామౌనం?*

***తె.దే.పా :*** *దేవేందర్‌ను బుజ్జగించిన బాబు! తగిన సమయంలో తగువిధంగా స్పందిద్దాం!*

***టి.ఆర్.ఎస్ :*** *రెండో ఎస్సార్సీ వద్దు. తెలంగాణా తక్షణమే ముద్దు*

*సోనియా అపాయింట్‌మెంట్ దొరకని తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేతలు*

## సద్విమర్శలు చేయండి!

✶ తన (దేవుని) నీతిని బట్టి సంతోషము గలవాడై ఉపదేశ క్రమమొకటి ఘనపరచి గొప్పజేసెను

ప్రియులైన 'క్రైస్తవనాడు' పాఠకులకు,

'క్రైస్తవనాడు'లోనున్న కొన్ని శీర్షికలను గూర్చి 'కొందరు' తట్టుకోలేక కువిమర్శలు చేస్తున్నారని తెలుస్తోంది. మాకు తెలిసిందే నిజమైతే అటువంట వారికి 'క్రైస్తవనాడు' విన్నపమొకటే! సద్విమర్శలు చేయండి. వ్రాసి పంపి తగు వివరణతో కూడిన జవాబులు 'క్రైస్తవనాడు' 'డియర్ ఎడిటర్' శీర్షికలో పొందండి.

ప్రియ పాఠకుల అభిప్రాయంలో... ఎడిటర్ ఎన్నడూ బైబిలు లేఖనాలకు వ్యతిరేకంగా వ్రాయరని. పాఠకులు మాయందు కనబరుస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. నేడు సేవాముసుగులో అనేకులు అర్థపర్థం లేని ఆచార వ్యవహారాదులలో మునిగి తేలుతూ ధనసంపాదనలో తలమునకలవుతున్నారని నేనంటే మీరు కాదనగలరా? అనే నా ప్రశ్నకు కువిమర్శలు చేయువారేం సమాధానం చెప్పగలరు? ఆలోచంచండి!

ప్రియపాఠకులూ... మీ ఎడిటర్ ఏమి వ్రాసినా అవన్నియు లేఖనానుకూలమే. క్రీస్తుని ఘనపర్చునవే. తద్వారా దేవునిని మహిమపరచునవే సుమా! బైబిలునందు ఏదో ఒక వచనం పట్టుకొని అదే దేవుని ఆలోచనని బోధించువారెందరో కలరు. ఇదెంత మాత్రమును సరికాదు. ఏదైనా ఒక విషయాన్ని గూర్చి తనపిల్లలైన మనకు తన ఉద్దేశాన్ని తెలియజేయుటకు దేవుడు కనీసం రెండు వచనాలనైనా వాడారు. ఇది గుర్తించుట బహు ప్రాముఖ్యం. కొన్ని విషయాలను తెలుపుటకు అనేక వచనాలను వాడారు. అవన్నియు ఏరి కూర్చి ఒక వరుస క్రమంలో పెట్టి చదివి గ్రహించినపుడే దేవోద్దేశం మానవులకు అర్థమవుతుంది. దేవుని ప్రేమించువారికి 'క్రైస్తవనాడు' ఎంతో సహాయకారియని పాఠకులిస్తున్న కితాబును నేను ఎల్లప్పుడును గుర్తుంచుకుంటాను. ఆంధ్రా అంతటిలో అనేక ప్రాంత కాపర్లు, బైబిలునందు ఆసక్తి గల విశ్వాసులు ఎందరో 'క్రైస్తవనాడు' పత్రిక ద్వారా ఎంతో వాక్యాన్ని నేర్చుకుంటున్నామని తెలుపుతున్నారు. వారిలో స్కూల్ హెడ్‌మాస్టర్లు, మాస్టర్లు, డాక్టర్లు ఇంకెందరో విద్యావేత్తలున్నారు! అందును బట్టి నా బ్రతుకుకు ఇట్టి ధన్యతనిచ్చిన మన ప్రభువైన యేసుక్రీస్తుని నిరంతరం స్తుతించుటే నా జీవనం. మన తండ్రియైన దేవునిని, ఆయన కుమారుడైన యేక్రీస్తునెరుగుటకే మా కుటుంబం యావత్తూ ప్రయాసపడుతోంది. మేమలా జీవించుటకును, మరెందరికో మేమెరిగిన దేవుని జ్ఞానాన్ని తెలియజేయుటకును మీ ప్రార్థనావసరతలు కావాలి. మీరంతా 'క్రైస్తవనాడు' ద్వారా జరుగు సువార్తా, పరిచర్యల కొరకు ప్రార్థనలతో సహకరించాలని మనవి చేస్తున్నాం. ప్రార్థిస్తారు కదూ!

✶ ఆయన (దేవుడు) బంధింపబడిన వారిని విడిపించి వారిని వర్ధిల్లజేయువాడు

-ఎడిటర్

**పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న బైబిలు వాక్యాన్ని నెరవేర్చండి! చందాలు పంపండి!**


RNI APTEL/2006/17980



### అనూహ్యంగా విచ్చేసిన విశ్వాసులతో ఘనంగా జరిగిన బ్రదర్ పాల్ దినకరన్, సిస్టర్ ఇవాంజెలిన్ దినకరన్

# "విశాఖ ప్రార్ధన ఉత్సవములు"

క్రైస్తవనాడు, ప్రతినిధి, విశాఖ :- బ్రదర్ పాల్ దినకరన్ సభలంటే విశాఖ వాసుల్లో స్పందన బాగుంటుంది. అదంతా డి.జి.యస్. దినకరన్‌పై వారికున్న అభిమానమేనంటే ఎవరూ కాదనరు. ఈ సభలలో ఆయన లేని లోటు స్పష్టంగా కనబడింది. సభానిర్వాహకులైన రమణారావు విశాఖ విశ్వాసులకు సుపరిచితులైన సేవకులే. సేవా పరిచర్యల్లో ఎందరికో ఆయన సహాయ సహకారాలందిస్తారని చెప్తుంటారు. విశ్వాసుల్లో డిజియస్ దినకరన్ పట్ల అభిమానం మెండుగా ఉండుటవల్ల ఈ సభల్లో వాక్యం పెద్దగా అన్పించలేదని విశ్వాసుల అభిప్రాయం. విశ్వాసులు ఎవరైనా ప్రభువునందే ఆనందించాలే గాని వాక్యాన్నీ బోధించు వారియందు కాదని విజ్ఞులైన వారి అభిప్రాయం, వ్యక్తి ఆరాధన ఒకప్పటికి మనస్థితిని దిగజార్చేస్తుందని ఇందును బట్టియైనా ఎరుగుట మంచిదని, అభిప్రాయం వెలిచుచ్చారు. వ్యక్తులు ఈరోజు ఉంటారు, రేపు ఉండకపోవచ్చు గాని ప్రభువు వాక్యం ఎల్లప్పుడును ఉంటుందని గుర్తెరుగుట అవశ్యం. అందువల్ల ఎవరైనా ప్రభువుని మాత్రమే ఆరాధిస్తూ, వాక్యం చెప్పువారిని ప్రభువు తన కార్యానికి ఆయా కాలాల్లో వాడుకొను సాధనాలుగా మాత్రమే చూడాలి. ఇది విశ్వాసులం దరకును



హాజరైన విశ్వాసులు




సభా ప్రాంగణం

తెలియజెప్పు బాధ్యతను నేటి బోధకులందరును స్వీకరించి ఆచరించాలనే అభిప్రాయాలు నాటి సభలో వెల్లు వెత్తాయి. ఏదేమైనా సభలు విశ్వాసుల్ని ఆనంది ంప జేసాయనుటలో సందే హంలేదు. సభల్లో సమయా భావాన్ని పాటించవలసిన అవసరత స్పష్టంగా కన్పించింది. ఇకపైనైనా సభలను సమయానికి ప్రారంభించి, సమయానికి ముగించు రోజులు రావాలని విశ్వాసులు నిర్వాహకుల్ని వేడుతున్నారు. నిర్వాహకుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్ళాలని ప్రతి సభలోను విశ్వాసులు చర్చించు కొంటున్నారు. కానీ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్ళుటకు సమయం వెచ్చించుట లేదని తెలుస్తోంది. అవునుమరి! సభ ముగియునప్పటికే ఆలస్యమైపోతుంది. ఆపై ప్రయాణ సౌకర్యాలకై వెతుకులాట, పిల్లలతో ఒకరకం బాధలు, ఇవన్నీ వారికా అవుకాశం ఇచ్చుటలేదని తెలు స్తోంది. ఇకపైనైనా నిర్వాహకులు సమయాన్ని పాటిస్తే విశ్వాసులు మొదటిరోజు కొంత కార్యక్రమం మిస్సయినా, మరుసటిరోజు నుండి అందుకుంటారు. తరువాత నుండి వేగిరంగారావడం అలవాటు చేసుకుంటారు. సభలు ఘనంగా జరుగుటకు అవకాశ ముంటుంది. ఈ విషయమై సభానిర్వా హకులను అడిగితే విశ్వాసులు ఎప్పుడు ఆలస్యంగానే వస్తారు. అందుకే ఈ ఆలస్యం అని చెప్తారు. విశ్వాసుల్ని అడిగితే ముందువెళ్ళినా ఉపయోగం ఉండదు. వారు ధీమాగా మొదలుపెడ్డారు. అందుకే లేటుగా వెళ్తామంటున్నారు. ప్రియులారా! క్రైస్తవనాడు విన్నపమొకటే నిర్వాహకుల చేతుల్లోనే అంతా ఉంది. దానికి విశ్వాసులేం చేస్తారు. విశ్వాసు లొచ్చినా నిర్వహించు వారు ప్రారంభించాలికదా. నిర్వాహ కులు సమయాన్ని పాటిస్తే విశ్వాసులే అలవాటు చేసుకొని వస్తారనుట సత్య దూరం కారదు. ఆలాగున సభలు జరుగు రోజుననే నిర్వాహకు లైనా, విశ్వాసులైనా సభలయందు బోధింపబడుతున్న "వాక్యంలో ఆనందాన్ని ఆస్వాదిం చగలరు". ప్రభువాక్యం శీఘ్రముగా వ్యాపించగలదు. విశ్వాసులు వాక్యంలో ఎదిగి ఫలించ గలరు. ఆరోజుకోసం ప్రార్థించవలసిన అవుసరత అందరిపైనా ఉందని ఎరిగి ప్రార్థించాలని ఆశిస్తున్న వారందరి అభిప్రాయం మీ దృష్టికి తీసుకొచ్చాము.

**సభావేదికను అలంకరించి నడిపించిన వారిలో విశాఖ ప్రముఖులుబ్రదర్ ఎం.ఎ.పాల్ (పాస్టర్) మరియు పాస్టర్ పి. యేసుపాదం ఉన్నారు.**

---

**లవ్.ఎన్.కేర్. మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ పి. యేసుపాదం తమ సంస్థకు సంబంధించిన రచనలు,పరిచర్యల వివరాలు ఇచ్చి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు.**

**- క్రైస్తవనాడు.**



---

**బిషప్. డా॥ కె. జాన్‌పీటర్ ఆధ్వర్యంలో**

**నడిపింపబడుతున్న యు.పి.ఎఫ్.డబ్ల్యు.ఎ. సంపూర్ణ వివరాలు.....**

**ఆధ్యాత్మిక సంచలనాలకు మారుపేరైన మీ క్రైస్తవనాడులో... మన ఆధ్యాత్మిక మేలుకోసం అహర్నిశలు శ్రమించే మీ అభిమాన ఎడిటర్ కలం నుండి.**

**అంశాలు : 1) బిషప్- ఒక వివరణ. డాక్టరేట్- అంత సులువా?**
**రెవరెండ్- ఇంత చీపా? తండ్రిగారు- "దేవునికి" కెంత అవమానమో!**
**2) అమెరికా మొదలగు విదేశీయులందరు దేవుని పిల్లలు కారా?**
**ఒకప్పుడు వారంటే ఛీత్కారమా? ఇప్పుడవుసరమా? ఇదేంచోద్యం!**

**త్వరలో**

**పై వాటిపై అనేక సందేహాలు వెలిబుచ్చిన అసంఖ్యాక పాఠకులకు లేఖనాలనుబట్టి వివరించు సంపూర్ణ వివరణే "పరలోకపు పేరడీ కథలు".**

**చదవండి! చదివించండి!**

**"బైబిల్ కాలేజీల బండారం" మరియు**

**"ఆర్ఫనేజ్ హోమ్స్"(అనాధపిల్లల శరణాలయాలు) పై సంచలనాత్మక వివరణ**

---

**క్రొత్తవారిని చందాదారులుగా చేర్పించండి.**
**క్రైస్తవనాడు ద్వారా జరుగుతున్న పరిచర్యలకు సహకరించండి**

---



## INDEPENDENT CHURCHES UNION OF A.P.

## ఇండిపెండెంట్ చర్చెస్ యూనియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

### స్వతంత్ర ప్రతిపత్తి గల కాపర్లకు ఆహ్వానం

**6జూన్ 2007 వరకు ఆంధ్రాలో అనేక జిల్లాలలో కమిటీలు వేయుట జరిగింది. ఇప్పడు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేయనున్నాము. "ఆసక్తి కలిగిన దైవసేవకులు మాత్రమే" సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.**

సంప్రదించవలసిన వారు: **పాస్టర్. ఆర్. హ్యారీ సెబాస్టియన్ , స్టేట్ ఛైర్మన్, ఐ.సి.యు.ఎ.పి., ప్లాట్ నెం: 60, వికాస్‌పురి కోలనీ, ఎస్.ఆర్. నగర్ పోస్ట్ హైదరాబాద్ - 500038, ఫోన్ : 9394326000**

email : icu_ap@yahoo.com


---

**✶ పాపమునకు పాపము కూర్చుకొనునట్లుగా వారు నన్ను (దేవునిని) అడుగక ఆలోచన చేయుదురు.**

**నా (దేవుని) ఆత్మ నియమింపని సంధి చేసుకొందురు**

దేవుడు కనబడ్డాడని ఒక మోసగాడు, దేవుడు ఇప్పుడే మాట్లాడాడని ఇంకొక పిచ్చివాడు, మీ గురించే దర్శనం వచ్చిందని దేవుడు చెబితేనే మీ ఇంటికి వచ్చానని అమాయక క్రైస్తవ ధనవంతులను విశ్వాసులను మోసపు మాటలతో కలవరపరుస్తూ పబ్బం గడుపుకునే వాడొకడు. సంఘంలో దేవుని వాక్యం ఎక్కువసేపు చెబితే సంఘం పాడవుతుందని వాక్యం చెప్పువారికి సమయాన్ని గుర్తుచేయు దుష్టాత్మ ప్రేరేపణ గల వాడొకడు, దేవుని పని (సువార్త) చేయవలసినప్పుడు చేయక, విలువైన దేవుని కాలాన్ని సమాయన్ని వ్యర్ధపరుస్తూ మోకాళ్ళ మీదే ప్రార్థించుటకు అధిక సమయం వినియోగిస్తానని ఘనంగా ప్రకటించు వాడొకడు (వీరు సువార్త చేయమన్న ప్రభువాజ్ఞను మరచి సమయం దుర్వినియోగపరచు కోవకు చెందినవారు!)

ర్రర్రర్రషబ్బా....అంటూ పిచ్చి పిచ్చి పదాలను పలుకుతూ ఊగిపోతూంటాడొకడు. వాటినే భాషంటాడు ఇంకొకడు ఇది ఏ దేశపు భాషంటే నొరెళ్ళబెట్టేస్తాడు. తెలివిగా పరలోకపు దేవుని బాషని తప్పించుకోచూస్తాడు మరొక మేధావిననుకొనేవాడు.

ఇంకొకడు ఆత్మపూనిందని ఊగుతాడు, మరొకడు కావాలనే అందరియెదుట వెనుకకు పడిపోతాడు (వెనుక పట్టుకొనువారుంటారులెండి) ఎందుకలా అని అంటే దురాత్మ వదిలిందని ప్రక్కనే ఉండి చెప్పువారొకరు . ప్రియులారా! ఇలా చెప్పుకుంటూ సాగితే ఈ వింత వింత చేష్టలకు అంతే ఉండదు. వీరి ఉద్దేశ్యంలో విశ్వాసిని ఎలాగైనా ఒప్పించి, మెప్పించి బ్రతుకుటకేనని, తద్వారా ఆస్తులు కూర్చుకొనుటయే పరమావధియని తెలియనిదెవ్వరికి? బహిరంగ రహస్యమే. ఇటువంటివెన్నో క్రియలు గలవారిని గూర్చి లేఖనాలలో అనుభవం గల పండితులు సవివరంగా వివరిస్తున్న - లేఖనాలలో ఉన్న నిగూఢ సత్యాలు వరుసగా పాఠకుల ఆధ్యాత్మిక మేలుల కోసం బైబిల్ పండితుల వివరణ రాబోవు క్రైస్తవనాడులలో...



Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20